సంపుటం 12 సంచిక 23 స్థాపితం 1925 రిజిస్టర్డు నం. H 45

గోలకొండపత్రిక

24 — 1 — 1959 శనివారం హైదరాబాద్ సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ. 4 పేజీలు 7 నయాపైసలు

101015

ఫిబ్రవరి 20 న రాష్ట్రబడ్జెట్ ప్రతిపాదన

హైదరాబాద్, జనవరి 28

ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశం ఫిబ్రవరి 16వ తేదీ సోమవారం సాయింత్రం 4 గంటలకు ప్రారంభ మౌతుంది. ఫిబ్రవరి 20వ తేదీ సాయింత్రం ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీలో బడ్జెటు ప్రవేశ పెడతారు. అదేరోజు సాయింత్రం శాసన మండలిలో కూడా బడ్జెటు ప్రవేశ పెట్టబడుతుంది.

రిపబ్లిక్ ఉత్సవానికి అయూబ్ ఖాన్ హాజరు

కరాచీ, జనవరి 28: పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ జనవరి 26వ తేదీన ఇండియా హైకమిషన్ కార్యాలయంలో జరిగే రిపబ్లిక్ దినోత్సవాలకు హాజరు కావడానికి అంగీకరించాడు- హైకమిషనర్ శ్రీ రాజేశ్వరదయాళ్ యీవేళ అయూబ్ ఖాన్‌ను కలిసి ఆహ్వానించారు. ఇలా ఇండియన్ రిపబ్లిక్ ఉత్సవాలకు పాక్ అధ్యక్షుడు హాజరుకావడం ఇదే ప్రథమ పర్యాయం కాగలదు- జనవరి 26వ బడ్జెట్ కూటమి మంత్రుల సమావేశ ప్రారంభోత్సవానికై శ్రీ దయాళ్‌కు ఆహ్వానం అందజేయబడింది.

ప్రజాస్వామ్య విజయానికి ప్రజలు-ప్రతినిధుల సాన్నిహిత్యం

తెలంగాణ రాజకీయబాధితులకు కూడ సత్వరసాయం

ద్వితీయ సమావేశంలో తీర్మానం

ప్రదేశకమిటీ సమాలోచించ గలదని శ్రీరామచంద్రారెడ్డి

హైదరాబాద్, జన 29

మద్రాసు, బొంబాయి, మైసూరు, బిహార్, మరికొన్ని ఇతర రాష్ట్రాలలో రాజకీయ బాధితులను ప్రభుత్వం ఆదుకొన్నదనీ ఆంధ్రప్రదేశ్‌లోకూడా ఆంధ్ర ప్రాంతంలోని రాజకీయ బాధితులకు 24 వేల ఎకరాలు పంచిపెట్టబడిందనీ అలాంటి సాయమే తెలంగాణ ప్రాంతంలోని రాజకీయ బాధితులకు కల్పించాలనీ కోరుతూ తెలంగాణ రాజకీయ బాధితుల ద్వితీయ సమావేశంలో నేడు తీర్మానించబడింది.

స్వామి రామానందతీర్థ (ఎం- పి) అధ్యక్షత వహించారు-

ఆనాడు స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్నవారు స్వచ్ఛందంగా నే పాల్గొన్నారుగాని తమ త్యాగానికి ప్రతిఫలం లభిస్తుందనుకోలేదని అయినా కొన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు రాజకీయ బాధితులకు సౌకర్యాలు కల్పించాయనీ అందువల్ల తెలంగాణ రాజకీయబాధితులుకూడా సాయాన్ని కోరడం పరాజేమేనని శ్రీ రామానంద తీర్థ అన్నారు.

తెలంగాణ రాజకీయ బాధితులకు ఎంతవరకు ఎట్టి సాయాన్ని కల్పించాలన్నది. తేల్చవలసింది రాష్ట్రప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు,

కొందరు మహిళలతో సహా 200 మంది రాజకీయ బాధితులు సమావేశానికి హాజరయ్యారు శ్రీ కొమరగిరి వాణాయణరావు ప్రతిపాదించినతీర్మానాన్ని శ్రీ నరేంద్రజీ బలపరచారు. తెలంగాణలో దాదాపు వెయ్యిమంది రాజకీయ బాధితులున్నారని ఒక ప్రతినిధి తెలియబరిచారు.

నేడు తెలంగాణ రాజకీయ బాధితుల సమావేశాన్ని ఎ- పి- సి- సి- ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్- రామచంద్రారెడ్డి ప్రారంభించారు- తెలంగాణలో రాజకీయ బాధితులు తమకు సాయాన్ని కోరుతూ ఆందోళన చేయవలసిరావడం దురదృష్టమన్నారు- బ్రిటిషిండియా ప్రాంతాల్లో ఉన్నంత సంఖ్యలో సంస్థానాల్లో రాజకీయ బాధితులు ఉండకపోవచ్చు గాని వారు పడిన బాధలు కష్టాల్లో మాత్రం వ్యత్యాసం లేదని ఆయన తెలిపారు-

ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ మచిలీపట్నంలో గత పర్యాయం సమావేశమైనప్పుడు రాజకీయ బాధితుల సమస్యను ఆలోచించిందనీ జనవరి 31 న తిరిగి యీ సమస్య ఆలోచింపబడగలదనీ శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటించారు.

శ్రీ కె. వెంకటాచార్యులు, డా॥ వెంకటాచారికూడా ప్రసంగించారు.

కంపెనీ లా కమిషన్ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం జనవరి 25న ఢిల్లీనుండి హైదరాబాదు వచ్చి 29న బొంబాయి వెళ్తారు-

విద్యార్థుల్లో విచ్ఛిన్నతల ప్రేరేపణ

బనారస్ విశ్వవిద్యాలయ అధ్యాపకులకు శ్రీ మాలి హెచ్చరిక

వారణాసి, జన 28

విద్యార్థులలో విచ్ఛిన్నకరతత్వాన్ని వ్యాపింపచేసేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనగలదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె ఎల్ శ్రీ మాలి బనారస్ విశ్వవిద్యాలయ అధ్యాపక బృందాన్ని ఉద్దేశిస్తూ ఒక హెచ్చరిక చేశారు.

హిందూ విశ్వవిద్యాలయ అధ్యాపక బృందంలో కొన్నిగ్రూపు లున్నాయనడం సత్యమని అవి విద్యార్థులలో విచ్ఛిన్నతను రేకెత్తిస్తున్నాయనీ వారిలో క్రమశిక్షణ లోపించడానికి బాధ్యతగూడా ఈగ్రూపులదేనని శ్రీ మాలి అన్నారు.

జైపూర్, ఆగ్రాల్లో డ్యూక్ ఆఫ్ ఎడింబరో పర్యటన

ఫిబ్రవరి 4 నుండి 18 వరకూ పాకిస్థానులో కార్యక్రమాలు

తైపూర్, జన 28

డ్యూకాఫ్ ఎడింబరో ప్రిన్స్‌ఫిలిప్ యీవేళఢిల్లీనుండి జయపూర్ నగరసందర్శనకైవచ్చి జయపూర్ మహారాజా స్వాగతం గైకొని ఐదుగంటలపాటు నగర ప్రధాన స్థలాల్ని చూసి తాజ్ మహల్ సందర్శనానికై విమానంలో ఆగ్రా వెళ్ళారు-

జయపూర్‌కు వచ్చిన ప్రిన్స్‌ఫిలిప్‌కు రాజస్థాన్ గవర్నర్ శ్రీ గురుముఖ్ నిహాల్ సింగ్ స్వాగతమిచ్చారు

జయపూర్ మహారాజా, మహారాణి గాయత్రీదేవి ఆయనను పుష్పమాలాలంకృతుని కావించారు. తరువాత ప్రముఖులు పరిచయం చేయబడినారు.

రాజమహల్ వద్ద మహారాణి గాయత్రీదేవి బాలికలపాఠశాలవిద్యార్థినులు ఆయనకు హారతిచ్చి తిలకముంచారు. తరువాత డ్యూక్ ఆఫ్ ఎడింబరో చంద్రమహల్ సందర్శించారు. అక్కడ రెండుపట్టుపేటుగులు ఆయనను ఆహ్వానించాయి. చంద్రమహల్‌లో ప్రిన్స్‌ఫిలిప్ మహారాజా ప్రయివేటు లయిబ్రరీ పోతిఖానాను చూశారు. రత్నఖచితమయిన వెండి పిడిగల బాకును ఒకస్థానిక నగలవర్తకుడు డ్యూక్‌కు బహూకరించాడు

జైపూర్ నగర వైశ్యాల్యంలో 7వ భాగాన్ని ఆక్రమించిన మహారాజ మహల్ విశేషాలనుకూడా ఆయన తిలకించారు. ఆయనకు సన్మాన మందిరంలో ముఖ్య ఆహూతుల సమక్షంలో మహారాజా దంపతులు సన్మానం చేశారు విందు అనంతరం డ్యూక్ గాయత్రీదేవి బాలికల పాఠశాలకు వెళ్ళారు. అక్కడాయన బాలికల వినోద ప్రదర్శనలను వీక్షించారు- రాజస్థాన్ యూనివర్సిటీని, మ్యూజియాన్నికూడా సందర్శించి ప్రిన్స్ ఫిలిప్ సాయింత్రం 4-35లకు విమానంలో ఆగ్రా వెళ్ళారు.

ఆగ్రా ఆగమనం

ఆగ్రా, జనవరి 28: డ్యూకాఫ్ ఎడింబరో యీ సాయింత్రం ఆగ్రాకు రాగానే గవర్నర్ శ్రీ వి- వి- గిరి స్వాగతమిచ్చారు. ఫిలిప్ సర్క్యూటు హౌస్‌లో బసచేశారు. ఆయన విమానం ఆలస్యంగా వచ్చినందున డ్యూక్ ఫతేపూర్ సిక్రికి వెళ్ళలేదు- ఆయన తాజ్‌మహల్ వద్దనే గంటసేపు గడిపి రాత్రి గవర్నర్ ఇచ్చిన విందులో పాల్గొన్నారు-

ఫిబ్రవరిలో పాక్ పర్యటన

కరాచీ, జన 28: డ్యూకాఫ్ ఎడింబరో ఫిబ్రవరి 4 నుండి 8వరకూ పాకిస్థాన్‌లో పర్యటిస్తారు, 4వతేదీన ఆయన ఢాకా వెళ్తారు. ఐదోతేదీన కరాచీలో ఆయనకు జనరల్ అయూబ్ ఖాన్ స్వాగతమిస్తాడు. ఫిబ్రవరి 6న ఆయన బ్రిటిష్ ప్రతినిధిగా పాకిస్థాన్ శాస్త్రీయ ప్రగతి సంఘం సమావేశానికి హాజరవుతారు- కరాచీవిశ్వవిద్యాలయం ఆయనకు గౌరవపట్టాన్ని ప్రసాదిస్తుంది- ఖైబర్ కనుమను ఆయన సందర్శించినప్పుడు జముద్ వద్ద కొండజాతులవారు ఏర్పాటుచేసే సన్మానసభలో కూడా పాల్గొంటారు- లాహోర్, పెషావర్లు కూడాచూసి డ్యూక్ఆఫ్ ఎడింబరో ఫిబ్రవరి 18న రంగూన్ వెళ్తారు-

.....

క్యూబా యుద్ధనేరస్తునికి మరణశిక్ష

హవానా, జనవరి 28

డా॥ ఫిడెల్ కాస్ట్రో పరిపాలనలో గల క్యూబాప్రభుత్వం మొట్టమొదటి యుద్ధనేరస్థుడుగా మాజీ మేయర్ జీసస్ సోసాబ్లాంకోను 12న్నరగంటల సేపు విచారించి తుపాకితో కాల్చివేయాలని శిక్షవిధించింది. విశాలమైన స్పోర్ట్సు ప్యాలస్‌లో జరిగిన యీవిచారణను 17 వేలమంది క్యూబాపౌరులు చూసి హర్షం వెల్లడించారు. 108 మందిని చంపినందుకు, 200 గృహాలుదగ్ధం చేసినందుకు బ్లాంకోపై నేరమారోపింపబడింది.

ప్రఖ్యాత యుద్ధనేరస్తులందరినీ విచారించి శిక్షలు విధించిన అనంతరం క్యూబాలో మరణశిక్షను నిషేధించగలవని సిన్న డా॥ కాస్ట్రో ప్రకటించాడు

బ్లాంకో తరఫున లాయరు యీ తీర్పుపై కొత్తగా ఏర్పాటైన 5 గురు సభ్యులుగల సుప్రీంకోర్టు కోర్టుకు అపీల్ చేస్తానని చెప్పారు.

వరంగల్ మునిసిపల్ అధ్యక్షుని ఎన్నిక వివాదం

రాజధానిలోని సంప్రదాయాన్ని అనుసరించాలన్న ప్రతిపాదనకు భిన్నవాదులవైముఖ్యం

(మా. వి)

వరంగల్, జన 28

వరంగల్ మున్సిపల్ కమిటీకి ప్రతి యేటా ఎన్నికలు జరగాలనీ సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాల్లో అనుసరిస్తున్న సంప్రదాయం ప్రకారంగా ఉపాధ్యక్షునే అధ్యక్ష పదవికి ఎన్నుకోవాలనీ మున్సిపల్ కాంగ్రెసుపార్టీలోని అధిక సంఖ్యాకులు కోరుతున్నారని విశ్వసనీయంగా తెలుస్తుంది.

వరంగల్ మున్సిపల్ కాంగ్రెసు పార్టీలో 21 మంది సభ్యులున్నారు- ఇందులో 12 మంది ప్రస్తుతం ఉపాధ్యక్షులుగా ఉన్న శ్రీ అరెల్లి బుర్రయ్యను అధ్యక్షపదవికి. శ్రీ రాజేశ్ బాబును ఉపాధ్యక్షపదవికి ప్రతిపాదిస్తున్నారట- భిన్నవాదుల వర్గానికి చెందిన శ్రీ హయగ్రీవాచారి [ఎం. ఎల్. ఏ] నాయకత్వాన మరో ఆరుగురు సభ్యులుమాత్రం ఈ ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ ప్రస్తుత మున్సిపల్ అధ్యక్షుడు శ్రీ చెరుకు కాంతయ్యనే పదవిలో కొనసాగించనీయాలని కోరుతున్నారట-

ఇంకొక ముగ్గురు సభ్యులు మాత్రం తటస్థంగా ఉన్నారు-

వరంగల్ మునిసిపల్ కమిటీ ఎన్నికలు జరిగి చాల నాళ్ళయింది. వరంగల్ మునిసిపల్ అధ్యక్షులుగాఉన్న శ్రీ టి. హయగ్రీవాచారి శాసనసభకు ఎన్నుకోబడిన తదుపరి శ్రీ చెరుకు కాంతయ్య ఆపదవికివచ్చారు. అప్పటి నుండి వారేఆపదవిలో ఉంటున్నారు.

మజ్లిస్ అధ్యక్షుని విడుదల కోరుతూ తీర్మానం

హైదరాబాద్, జన 28

రిపబ్లిక్ దినాడు విడుదల చేయబడే ఇతర రాజకీయ నేరస్థులతో పాటు మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్ ఒవైసీనికూడా విడుదల చేయాలిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ నేడు ఇత్తెహాదుల్ ముసల్మీన్ సంస్థ ఒక తీర్మానం కావించింది.

ఇప్పుడు పరిస్థితులు మామూలు స్థితావరణానికి దిగాయి కనుక రాష్ట్ర ముస్లిములలో సంతృప్తి సౌహార్దాల్ని చూరగొంటూ రాష్ట్రప్రభుత్వం ఒవైసీని విడుదల చేయడం ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణం కాగలదని తీర్మానంలో ఉంది.

కుటుంబ నియంత్రణ లేనిదే ప్రణాళిక విజయం లేదు

సమితి సప్తాహం సందర్భంగా గోష్ఠిలో పలువురి హెచ్చరిక

హైదరాబాద్, జన 28

కుటుంబ నియంత్రణ సప్తాహం సందర్భంగా యీవేళ ఐ ఎం ఏ హాలులో ఛీఫ్ జస్టిస్ శ్రీ చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన గోష్ఠిలో రాష్ట్రప్రజారోగ్యశాఖ డైరెక్టరు డా॥ సి ఆర్. నాయుడు, మాజీ హైదరాబాద్ ప్రభుత్వ ప్రజారోగ్యశాఖ డైరెక్టర్ కర్నల్ కె ఎస్. వాఘేలు వంశపారంపర్యంగా వస్తున్న సాంక్రామిక వ్యాధులతో బాధపడే వారు తప్పనిసరిగా గర్భనిరోధ ప్రక్రియకులోను కావాలన్న అభిప్రాయం వెల్లడించారు. కర్నల్ వాఘేలు కుటుంబ నియంత్రణ ద్వారా శిశువుల సంఖ్యను ప్రచారం చేయాలనీ పూర్వంలోవలె కొంత సంయమంతో బ్రహ్మచర్యాన్ని అనుష్ఠించడంకూడా ఒకమార్గమనీ తెలిపారు- ఆరోగ్య స్థాయి, ఆర్థికస్థాయి దేశంలో పెంపొందడానికి జనాభాని అరికట్టడం అవశ్యకమని గోష్ఠిలో పాల్గొన్న వారంతా వెల్లడించారు-

ఎకనమిక్స్ స్టాటిస్టిక్స్ బ్యూరో డైరెక్టర్ డా॥ పట్నాయక్ జనాభా దృష్ట్యా ప్లానింగ్‌ను సరిపుచ్చడానికి నిపుణులు ప్రణాళికా రచయితలు శ్రద్ధవహించాలన్నారు-

బొంబాయిరాష్ట్ర కుటుంబనియంత్రణాధికారిణి డా॥ సుశీలా గోరే రెండోప్రణాళికలో కుటుంబ నియంత్రణ కోసం 5 కోట్లు కేటాయించారనీ కుటుంబ నియంత్రణ జరుగనిదే ప్రణాళికలు విజయము పొందవని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నదనీ అన్నారు. కుటుంబ నియంత్రణకు కృత్రిమవిధానాలఅనుసరణనుగురించి ప్రజలకు తెలియబరచాలనీ హైదరాబాద్‌లో తాను కొన్ని కేంద్రాలను చూశాను గాని అక్కడ ఆ వసతులు తగినంతగా లేవని ఆమె అన్నారు-

డా॥ తాహిర్ ఖురేషీ, డా॥ కనకదుర్గాంబ, డా॥ తెలి. దేశాయి, డా॥ జి. సుబ్బారావుకూడా ప్రసంగించారు

జనాభాసమస్య యీనాడు ప్రపంచ సమస్య అనీ జనాభాను కంట్రోలు చేయకపోతే దేశ ఆర్థికస్థితి బాగుపడదనీ ఛీఫ్ జస్టిస్ శ్రీ చంద్రారెడ్డి అన్నారు.

కుటుంబ నియంత్రణ సమితి సంయుక్త కార్యదర్శిని డా॥ పద్మావతీశాస్త్రి కృతజ్ఞతలు తెలిపారు.

బన్సీలాల్ పేటనుండి జె. వెంకటేశం ఎన్నిక

సికింద్రాబాద్ మున్సిపల్ ఉపఎన్నికలో కాంగ్రెసు ఓటమి

హైదరాబాద్, జనవరి 28

బన్సీలాల్ పేట వార్డునుండి సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు జరిగిన ఉపఎన్నికలో జె. వెంకటేశం (ప్రజా సోషలిస్ట్) ఎన్నికయినారు.

ఈతని ప్రత్యర్థి మడూరి నరసింహారావు (కాంగ్రెస్) ఓడిపోయాడు. శ్రీ వెంకటేశానికి 1604 ఓట్లురాగా శ్రీ నరసింహారావుకు 1223 ఓట్లు వచ్చినవి. జి. జగన్నాథం (కాంగ్రెస్) రాజీనామా ఫలితంగా ఈ ఉపఎన్నిక అవశ్యకత ఏర్పడినది.

.....

శ్రీచంద్రావర్కర్ మృతి

బొంబాయి, జనవరి28

ప్రఖ్యాత విద్యావేత్త పారిశ్రామికవేత్త విఠల్ చంద్రావర్కర్ కలకత్తానుండి బొంబాయికి తిరిగివస్తూ నేటి ఉదయం ట్రైనులో మరణించారు.

చంద్రావర్కర్ వయస్సు 72సంవత్సరాలు-

చంద్రావర్కర్ కలకత్తా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ ప్రసంగం చేయడానికి వెళ్ళిఉండిరి.

చంద్రావర్కర్ ప్రయాణము చేస్తున్న కలకత్తా మెయిల్ నాసిక్ రోడ్ రైల్వేస్టేషన్ వద్ద వచ్చిన తర్వాత ఆతనికి గుండెపోటు బయలుదేరినది-ఆ వ్యాధికి ఆతను గురి అయినాడు- శ్రీ చంద్రావర్కర్ వెంట ఆతనిభార్య మరియు పర్సనల్ అసిస్టెంట్ ఉండిరి. చంద్రావర్కర్‌కు ఇద్దరు కుమారులు ఇద్దరు కూతుళ్ళు కలరు- విరి శవం బొంబాయికి తేబడినది-

.....

దక్షిణభారత వాణిజ్య పరిశ్రమల మండలి

హైదరాబాద్‌లో ఫిబ్రవరి 20, 21లందు జోనల్ కౌన్సిల్ సమావేశాలు

హైదరాబాద్, జనవరి 28

ఫిబ్రవరి 20, 21 తేదీలలో జూబ్లీ హాలులో ఆంధ్రప్రదేశ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ చేంబర్ల ఫెడరేషన్ దక్షిణ భారత వాణిజ్య పరిశ్రమల మండలి జోనల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నది- ఈ సమావేశాలకు రాష్ట్ర గవర్నర్ భీమసేన సచార్ ప్రారంభోత్సవం చేస్తారు మద్రాస్, మైసూర్, కేరళ ఆంధ్రప్రదేశ్‌ల వాణిజ్య పరిశ్రమల మండలుల ప్రతినిధులు ఇందు పాల్గొనగలరు-

ఫిబ్రవరి 21, 2. తేదీలలో జూబ్లీ హాలులో ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తారు- దీనికి 500 డెలిగేట్లు హాజరుకాగలరని భావింపబడుచున్నది-

సివిక్ సభలో గవర్నర్ ఉద్బోధ

నగరాభివృద్ధికి కేంద్రగ్రాంటును కోరుతూ మేయర్ అభిభాషణ

హైదరాబాద్, జనవరి 28

ప్రజలకు ప్రజాప్రతినిధులు ఎంత సన్నిహితంగా ఉండగలిగితే అంత సమర్థవంతంగా ప్రజాస్వామ్యం నిర్వహింపబడి విజయవంతం కాగలదనీ ప్రజలలో పౌరబాధ్యతలను గూర్చిన చైతన్యాన్ని రేకెత్తించవలసిన అవసరం ఎంతైనా ఉందనీ నేడు నిజాం కళాశాల గ్రౌండ్స్‌లో హైదరాబాద్ కార్పొరేషన్ ఆధ్వర్యాన ఏర్పాటైన సివిల్ ఉత్సవాల బహిరంగసభలో గవర్నర్ శ్రీ భీమసేన సచార్ ఉద్ఘాటించారు.

ఈ సివిక్ ఉత్సవాల మూలంగా కార్పొరేటర్లు పౌరుల మధ్యకువెళ్ళి వారి కష్టనష్టాలను గ్రహించి వారితో సాన్నిహిత్యాన్ని కుదుర్చుకొనే అవకాశం లభించిందని గవర్నర్ ప్రస్తావించారు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సభకు అధ్యక్షత వహించారు-

ఈ సమావేశానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కాకపోవడంకూడా గవర్నర్ దృష్టి నాకర్షించింది.

బహుశా ప్రజలు తమచుట్టూజరుగుతున్న విశేషాలపట్ల శ్రద్ధాసక్తుల్ని కనబరచటంలేదని భావిస్తున్నామనీ లేదా ప్రజా వాంఛలను ఈబహిరంగసభలో గ్రహించగలమని ప్రకటిస్తే జనంవచ్చేవారేమోననీ గవర్నర్ అన్నారు

మిశ్రమ సంస్కృతికి పేరెన్నికగన్న హైదరాబాద్ నగర విశిష్టతను పేర్కొంటూ శ్రీ సచార్ సమైక్యత, సహయోగం, సహనం ఎల్లకాలాలా ఉండేట్లు జాగ్రత్తపడాలన్నారు. నగరాన్ని అభివృద్ధికి తేవడానికి అధికారులు ఎంతో ప్రయత్నిస్తున్నారు గాని ఏమయినా ప్రజల సంపూర్ణసహకారం కూడా అవసరమనీ ప్రజలు కూడా తమ ఇండ్ల పరిసరాల్ని పరిశుభ్రంగా ఉంచుకొని కార్పొరేషన్ కృషికి చేయూతనివ్వాలనీ గవర్నర్ కోరారు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రసంగిస్తూ ప్రజలుపౌరసమస్యలపట్ల శ్రద్ధవహించాలనీ తమ పరిసరాల్ని పరిశుభ్రంగాఉంచుకోవడం ప్రజల బాధ్యతఅనీ పౌరబాధ్యతల్ని గ్రహించడానికి అనువుగా ప్రచారం జరగాలనీ మునిసిపల్ ఉద్యోగులు తమ విధ్యుక్త ధర్మాలు తాము నిర్వర్తిస్తున్నారనీ అన్నారు-

ప్రజల్లో అధికోత్సాహం కల్పించవలసిన అవశ్యకతను గూర్చి కార్పొరేషన్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ మనోహరరావు సక్సేనా ప్రసంగించారు-

డిప్యూటీ మేయర్ గులాంమహ్మద్ ఖాన్ లోడీ సందేశాలు చదివారు. రోషనలీఖాన్ తదితరులు ప్రసంగించారు.

గ్రాంటుల్ కై అభ్యర్థన

మేయర్ శ్రీ కృష్ణస్వామి ముదిరాజ్ ప్రసంగిస్తూ కిర్యాలులో రాజధాని ఉన్నప్పుడు దాని అభివృద్ధికి కేంద్రం కొంతగ్రాంటు నిచ్చినదనీ ఇప్పుడు హైదరాబాద్ అభివృద్ధికి ఆ ధనం వినియోగం కావాలనీ కార్పొరేషన్ కార్యక్రమాల అమలునకు రాష్ట్రప్రభుత్వం తగు పాయం చేయాలనీ కోరారు.

సివిక్ ఉత్సవాల్ని అభినందిస్తూ కేంద్ర ఆహార మంత్రి శ్రీ అతుల్ ప్రసాద్ జైన్, సహకార మంత్రి శ్రీ పి.ఎస్. దేశ్‌ముఖ్, పరిశ్రమల మంత్రి మనూభాయ్‌షా, గనులమంత్రి శ్రీ కె. డి. మాలవీయ, పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్‌లు సందేశాలు పంపారు-

దేశచరిత్రలో ఉన్నతి కాంచిన వీరుడు

నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు రాష్ట్రపతి డా॥ ప్రసాద్ జోహార్లు

న్యూఢిల్లీ, జన 28

నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశస్వాతంత్ర్య చరిత్రలో ఉన్నతస్థానం ఆక్రమించినంచిన వీరుడు విద్యార్థిగా ఉన్ననాటి నుండి తన జీవితపు తుదిక్షణంవరకూ నేతాజీ మాతృదేశవిముక్తిని గురించే మన సాంఘికాచార్యకార్యాలు కృషిచేశాడు అని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ నేడు జోహార్లు అర్పించారు

నిస్స్వార్థదేశసేవకు నేతాజీ జీవితం మహోజ్జ్వలితంఅనిదని ముందు తరాల వారికది మార్గదర్శకమూ స్ఫూర్తిదాయకమూఅనని డా॥ ప్రసాద్ ఉగ్గడించారు-

నేతాజీ 68 వ జయంతి సందర్భంగా నేడు జరిగిన ఒకబహిరంగసభలో డా॥ ప్రసాద్ ప్రసంగిస్తూ నేతాజీతో తనకుగల సాన్నిహిత్యాన్ని జ్ఞప్తికి తెచ్చారు- ఆయనను ఆయనకుటుంబాన్నంతనూ బాగా ఎరుగుదును- కాలేజీలో ఆయన సోదరులిద్దరు నాసహపాఠకులు. ఎన్నోసంవత్సరాలు మేమంతా హాస్టలులోకలిసి జీవించాం నేతాజీతో నాకుగల సాన్నిహిత్యం వల్ల దేశస్వాతంత్ర్య చరిత్రలో ఆయనకుగల స్థానాన్ని స్మరించి జోహార్లర్పిస్తున్న స్పీడు నా వ్యాపారయం దర్శించుకున్నది- అని డా॥ ప్రసాద్ అన్నారు-

నేతాజీ జయంత్యుత్సవం నేడు దేశంలో అనేక ప్రధాన స్థలాల్లో జరిగింది. అంబాలాలో ఒక సభలో నేతాజీ జయతి ప్రభుత్వం సెలవు దినంగా పరిగణించాలని తీర్మానించారు-

ఈమారు లోకసభలో ప్రతిపాదింపబడగల అనధికార తీర్మానాల్లో నేతాజీ అస్థికల్ని జపాన్ నుండి తెప్పించి ఎర్రకోటలో భద్రపరచాలని కోరుతూ ఒక తీర్మానానికి నోటీసు ఇవ్వబడింది కూడా-

---

గాగా ఇక్కడ ప్రదర్శించారు. ఆకారులోనే నేతాజీ కలకత్తాలోని తన ఇంటి నుండి గోమోహకు వెళ్ళిపోయారు

నేడు రాష్ట్రప్రభుత్వం, కేంద్రప్రభుత్వం కార్యాలయాలు కాలేజీలు, విద్యాసంస్థలు మూసివేయబడ్డాయి. నేతాజీ అభిమాన గీతాలు పాడుతూ ప్రభాత ఫేరీలు జరిగాయి-

నేతాజీ జన్మసమయాన్ని సూచిస్తూ సరిగా మధ్యాహ్నం 12-15లకు గంటలు మోగింపబడ్డాయి. రోగులకు మిఠాయి పంచిపెట్టబడింది.

నేతాజీ జన్మ సమయ ఘంటారావం

కలకత్తాలో వేడుకలు

కలకత్తా, జనవరి 28

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 1941 లో చరిత్రాత్మకమైన తన ప్రవాస ప్రయాణానికి వినియోగించుకున్న వాండరర్ కారును యీవేళ నేతాజీ 68వ జయంత్యుత్సవ సందర్భం

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము

హైద్రాబాద్.

నాట్యసంఘము ఆధ్వర్యమున

మీ అభిమాన నటుడు: పృథ్వీరాజ్ కపూర్ నటించుచున్న

ప్రఖ్యాత నాటకములు:

ఎగ్జిబిషన్ థియేటరు నందు

ప్రతిరోజు రాత్రి 9-0 గం॥ ఒకే ప్రదర్శనము

ఆహుతి ... 24-1-1959 ఘుద్దార్ ... 25-1-1959

రేట్లు: రు. 10, 5, 3, 2, 1.

ఎగ్జిబిషన్ సెంట్రల్ గేటువద్ద ఉదయం 10-0 గం॥ నుంచి 1-0 వరకు సాయంత్రం గం॥ 5-0 నుంచి 8-0 వరకు అడ్వాన్సు బుకింగ్.

డ్రామా పూర్తి అయిన తరువాత సికింద్రాబాద్ పోవుటకు బస్సు సౌకర్యములు గలవు.

(ఈ నాటకములకు, ప్యాసులు, సీజన్ టికెట్లు చెల్లవు)

తగ్గింపు ధరల అమ్మకం

నేడే ఆఖరిరోజు

త్వరపడి ఈ సదవకాశమును వినియోగించుకోండి.

తగ్గింపు 6¼ నుండి 37½ శాతము వరకు

పట్టుచీరెలు, సూలు చీరెలు, బ్లౌజు బట్టలు

ఉలెన్ సూటింగులు, వగైరాలపై ఇవ్వబడును.

బి. వెంకయ్య

(బెజుగం వెంకయ్య)

కింగ్స్‌వే, సికింద్రాబాద్. ఫోన్: 6848.

Laxmi & Co.

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు కమిటి

అధ్యక్షులుగా పళ్ళంరాజుగారి ఎన్నిక

కాకినాడ, జనవరి 28

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు కమిటి పక్షగ్రీవంగా పళ్ళంరాజు ఎం-ఎల్-ఎ- అధ్యక్షునిగా ఎన్నికయినారు. ఎన్- రామభద్రరాజు ఎం. ఎల్-ఎ- రాజీనామా ఫలితంగా ఈ ఖాళీ ఏర్పడినది.

తూర్పుగోదావరిజిల్లా కాంగ్రెసు కమిటి గత మంగళవారం ఇక్కడి టౌన్ హాలులో అధ్యక్షుని ఎన్నికకై సమావేశమైనది.

పళ్ళంరాజు పేరును మంత్రులు కళా వెంకటరావు ఎస్- బి- పి- పట్టాభిరామారావుగారు ప్రతిపాదించారు. శ్రీపళ్ళంరాజు ఆర్- రామలింగరాజు ఎమ్-ఎల్-సి- సత్యనారాయణమూర్తి ఎమ్-ఎల్-సి-ల ఉపాధ్యక్షులుగాను వల్లా వెంకటరావు దయానందరాజుగారల కార్యదర్శులుగాను నామినేట్ చేశారు.

అబ్కారి బకాయదార్ల సభ

వరంగల్, జనవరి 28

వరంగల్ పట్టణములో జనవరి 30, 31 శుక్ర శనివారాలలో అబ్కారి బకాయదార్ల సమావేశము చేయ నిశ్చయించబడినది.

ప్రభుత్వంవారు యీమధ్య ప్రత్యేక ఉద్యోగులను నియమించి బకాయదార్ల ఆస్తులను నడిపీధులలో వేలం వేస్తున్నందువల్ల ఎందరో నానాబాధలకు గురియవుచున్నారు.

కొంతకాలము క్రితము కొందరు బాకీదార్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యాయస్థానములకు వెళ్ళినందున ప్రభుత్వాధికారులకు ఆగ్రహము కలిగినది.

ప్రభుత్వమువారు బాకీదార్లఆస్తులే గాక బకాయదార్లను అమ్మిన కోట్ల రూపాయిల బకాయలో నాలుగవ భాగంగూడా రాజాలదు. ప్రతికుటుంబానికి ఉండ ఇల్లు తినడిండి కట్టబట్ట కల్పించాలన్న దే ప్రభుత్వ ఆశయంగా ఉన్న యీరోజులలో ప్రభుత్వాశయానికి విరుద్ధముగా బకాయదార్ల కున్న ఆస్తిపాస్తులను అన్నిటిని ప్రత్యేక ఉద్యోగులచేత వేలం వేయించటం ధర్మవిరుద్ధమైన విషయము.

రైతులకు తకావి పేరుతో నగదు ఇచ్చిన కోట్లరూపాయిలను మాఫీచేసిన ప్రభుత్వం వ్యాపారంగా మనకువచ్చిన నష్టాల విషయములో విచారించకుండానే వసూళ్ళు చేయుచున్నది.

రాజకీయ బాధితుల సహాయంగా లక్షల రూపాయిలను వంచింది ప్రభుత్వం. మనకు రాజకీయ హక్కులిచ్చిన (రజాకార్ల శాలములో) వచ్చిన లక్షల రూపాయిల నష్టాలను గుర్తించకుండా విర్పింధ విధానాలద్వారా వసూళ్ళు చేయుచున్నది.

—...

ఎస్. యు. ఎస్. ఉస్మానియా యూనిట్

ఎన్నికైన 1958-59 కార్యనిర్వాహక వర్గం

హైదరాబాద్, జనవరి 28

1958-59 సంవత్సరానికి ఎస్-యు-ఎస్- ఉస్మానియా యూనిట్ యూనిటుకు ఈ దిగువ విద్యార్థులు కార్యనిర్వాహకవర్గంగా ఎన్నికయినట్టు ఉస్మానియా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:- శ్రీ కెన్నెత్ ఎస్. దస్ అధ్యక్షులు వి- గోవర్ధనరెడ్డి ప్రధాన కార్యదర్శి గోపాల్ రావు దేశ్ పాండే, రామచంద్రారెడ్డి, మిర్జాగౌసుల్లాబేగ్, డి-జయచంద్రారెడ్డి, వి- కృష్ణారెడ్డి, ప్రేమ్ రాజ్ పా, జి-హరిశ్చంద్ర,వి-గోపాల్, కె- శేషవరావు, కృష్ణాదెల్లికర్, పి-జయదేవ్, కె- పురుషోత్తమ్ రెడ్డి, కె-ప్రేమ్ కుమార్.

—...

లక్ష్మీనగర్ యువక సంఘం

సికింద్రాబాద్, జనవరి 28

దివి 4-1-59న లక్ష్మీనగర్ యువక సంఘ ద్వితీయ వార్షికోత్సవము పికెట్ లో జరుపబడును సాయంత్రము వైజ్ఞానిక కార్యక్రమాలు,గానకచేరి జరుపబడును.

నేడు 2-30, 6-0, 9-30 గం॥
సంగీతా ప్రొడక్షన్స్
ఇంటి గుట్టు
ఎన్. టి. రామారావు, సావిత్రి.
కృష్ణా టాకీస్
గుల్జార్ హౌజ్.
ఫోన్: 5555:
(Screen)

విళంబి సం॥ పుష్య శుద్ధి॥ పూర్ణిమ రా 1-3 పూర్వాషా ప 11-57 రా వ 7-36 తెల: 9-11 వరకు (శాలివాహన శకము: 4-11-1880) 1959 జనవరి 24 శనివారము.

ప్రజా స్వామ్యము

"అందరికి రక్షణ కల్పించుటయే తన లక్ష్యమని ప్రజాస్వామికము చెప్పుచున్నను తన దోషములను చక్కబరచుకొన చికిత్సా విధానము దానిదగ్గర లేదు బహుళసంఖ్యాకుల అభిష్టాను సారముగనే అల్పసంఖ్యాకులకు కూడ రక్షణను కల్పించు ప్రయత్నము చేయనంతవరకు సమగ్రమైన ప్రజాస్వామికము ఏర్పడదు."

— వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1959 జనవరి 24
శనివారము

రాజ భాషగా తెలుగు

ఆంధ్రప్రదేశ్ లో తెలుగును రాజభాషగా ప్రవేశ పెట్టవలెనని శాసనసభలో పలుమారులుకొందరు సభ్యులు ఉద్ఘాటించియున్నారు. శాసనసభాధ్యక్షులకు యీ విషయమై ప్రత్యేకమైనపట్టుదల గలదు. భాషా రాష్ట్రాల యేర్పాటు వలన కలుగ వలసిన సహజ పరిణామము ప్రజల భాషలలో పరిపాలనను కొనసాగించుట. ఇట్లు జరుగకపోయినచో వయోజన వోటింగ్ పద్ధతి మీద ఆధారపడిన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ సార్థకము కాజాలదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు యీ మధ్య ఒక ప్రకటన గావించుచు, త్వరలోనే తెలుగునురాజ భాషగా ప్రవేశపెట్టగలమని తెలిపియున్నారు.

ముఖ్యమంత్రిగారు ఇంతకు పూర్వము శాసనసభలో చేసిన ప్రకటన ప్రకారము మరియు మద్రాసులో పత్రికావిలేఖరులకు తెలిపిన సంగతులనుబట్టియు,యీ విషయమై సమగ్ర విచారణగావించుటకు ఒక ప్రత్యేక ఉద్యోగి నియామకము జరుగ గలదనితెలియుచున్నది. ఆ నియామకము ఎప్పుడు జరుగునో ముఖ్యమంత్రిగారు స్పష్టముగా తెలియ జేయలేదు. ఆ ఉద్యోగి పరిశీలించ వలసిన విషయాలను చక్కగా క్రోడీకరించి ప్రకటించవలసిన అవశ్యకత కలదు. ఈ విషయాలమీద ప్రజాభిప్రాయముకూడ సేకరించ వలసిన అవశ్యకత కలదు.

ప్రస్తుతము శాసనసభలో సభ్యులు ఇంచుమించుగా అందరును తెలుగులోనే మాట్లాడుచున్నారు. గ్రామాలలోనిపటేలు పట్వారీల వ్యవహారాలు తెలుగులోనే నడుచుచున్నవి. అందుచేత తెలుగునురాజభాషగాచేయు విధానము గ్రామస్థాయిలో నిరాటంకముగా అంగీకరించ బడి అమలు చేయబడుచున్నదని చెప్పవచ్చును. ఈ విధానము క్రమక్రమముగా తాలూకా స్థాయికి, జిల్లాస్థాయికి, తరువాత ప్రదేశ్ స్థాయికి విస్తరించవలసి యుండును. ఈ విస్తరణ జాగ్రత్తగా, వాస్తవిక దృక్పథముతో, సాధ్యమైనంత తక్కువ మందికి సాధ్యమైనంత తక్కువ యిబ్బంది కలుగునట్లుగా జరుగవలసి యుండును. ఈ సత్యమును ప్రభుత్వము గమనించగలదని ఆశించుచున్నాము

ఆంధ్రప్రదేశ్ లో తెలుగు రాని ఉద్యోగులసంఖ్య తగినంత కలదు. ఇందుకు తోడుగా అఖిలభారత అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ కు చెందిన ఉన్నతోద్యోగుల శ్రేణి యొకటి కలదు. అల్పసంఖ్యాకులకు, విశేషించి ఉర్దూమాతృభాషగా కలిగినవారి రక్షణలను కూడ యీ సందర్భమున దృష్టిలోనుంచుకొన వలసియుండును. తెలంగాణ ప్రాంతమున ఉర్దూ మాత్రమేవచ్చి వ్యవహరించుచున్నవారు అన్ని రంగాలలో కలరు. ఈ పరిస్థితుల నన్నింటిని యీ సందర్భమున గమనించ వలసియుండును.

కేంద్రముతో ఉత్తర ప్రత్యుత్తరాల వ్యవహారము కలదు. పొరుగు రాష్ట్రాలతో ఉత్తర ప్రత్యుత్తరాల వ్యవహారము గూడ ఇందుకు సంబంధించినది. హైకోర్టు తీర్పులు, అఖిలభారత స్థాయిలో ఇతర హైకోర్టులకు తెలియవలసినఅవశ్యకతకలదు.సుప్రీంకోర్టు కు ముఖాఫాలు చేయు సమస్యనుగూడ పరిశీలించ వలసియుండును. సూత్రప్రాయముగా ప్రజల భాషలో పరిపాలన జరుగవలెనను సత్యము నిరాక్షేపణీయ మైనది ఇందుకు అనుగుణముగా రాష్ట్ర ప్రభుత్వాలు యేర్పాటులను గావించునప్పుడుఅఖిలభారతస్థాయిలో జరుగవలసిన పనులను దృష్టిలో నుంచుకొని, యెవరికిని ఇబ్బంది కలుగని పద్ధతిలో పురోగమించ వలసి యుండును.

—...

గ్రామాభివృద్ధి కృషి

రెండు సంస్థల స్థాపన

వేలేరుపాడు, జనవరి 28

14-1-59 బుధవారము మకర సంక్రాంతి పర్వదిన సందర్భమున బూరుగంపాడు తాలూకా, వేలేరుపాడుగ్రామ యువజనులు శ్రీకిలపర్తి రంగారావుగారి ఆవరణలో శ్రీ యస్. ఆర్. గోపేశ్వరరావుగారి అధ్యక్షతన సమావేశమై ఆశ్వారావుపేట బ్లాక్ శాఖోద్యోగి శ్రీ. వి. యల్. డబ్ల్యు. గారి సహకారముతో గ్రామపురోభివృద్ధి కార్యక్రమములగు ఆరోగ్య, ఆర్థిక, సామాజిక, నైతిక విషయములలో పాల్గొని అభివృద్ధి పరచుటకు కృషిచేయుటకై, నియమబద్ధముగా యువజన కాంగ్రెస్ కమిటి నౌజవాన్ కిసాన్ క్లబ్ అను రెండు సంస్థలను యేర్పరచి వానిని ఒక దానికొకటి అనుబంధ సంస్థలుగా నిర్ణయించి యీ రెండు అనుబంధ సంస్థలకును యీక్రింద పుదహరింపబడిన వారిని సంయుక్త కార్య వర్గముగా యేకగ్రీవముగ యెన్నిక జరిగెను.

కార్యనిర్వాహకులు:- అధ్యక్షులు: సభనం రామకోటేశ్వరరావు నాయుడు, ఉపాధ్యక్షులు: కిలపర్తి రంగారావు, కార్యదర్శి: కొవ్వూరు సుందరరామయ్య, సహాయ కార్యదర్శి గుమ్మడి వెంకటేశ్వరరావు, కోశాధికారి: పువ్వాడ సుబ్బారావు.మరియు 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకొనిరి.

సమావేశానంతరము గ్రామపారిశుధ్యవిషయములో ! దానము చేయబడి ఆరోజు కార్యక్రమము ముగింపబడెను.

—...

శ్రీ మంతెన వెంకట్రాజు సన్మానం వాయిదా

జగ్గయ్యపేట, జనవరి 29

24-1-59 న జగయ్యపేట యందు జరుగవలసిన "ఆంధ్రకేసరి" శ్రీమంతెన వెంకటరాజు, యమ్ యల్ ఏ గారి సన్మాన మహోత్సవము అనివార్యకారణములచే వాయిదావేయవలసి వచ్చినదని తెలుపబడుచున్నది.

జనవరి 30వ తేదీన స్వాతంత్ర్య వీరుల సంస్మరణ

ఉదయం 11 గంటలకు 2 నిముషాలపాటు మౌనం

హైదరాబాద్, జనవరి 28

భారత స్వాతంత్ర్యోద్యమములో అసువులబాసినవారి సంస్మరణార్థం జనవరి 30 వ తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉదయం 11 గంటలకు రెండునిముషాలు మౌనం పాటింపబడుతుంది. ఆరోజు సెక్రెటేరియట్ వద్ద మౌనాన్ని పాటించుటకై సిగ్నల్ ఇవ్వబడగలదు.

.....

అఖిలభారత బేసిక్ విద్యావారోత్సవములు

మేడ్చల్, జనవరి 28

2 వ అఖిలభారత బేసిక్ విద్యా వారోత్సవములు మేడ్చల్ బేసిక్ ట్రెయినింగు పాఠశాలలో 20 వతేదీన తాలూకా తహశీల్దారు శ్రీ కె.యం. మసీహుద్దీన్ ప్రారంభించిరి. బేసిక్ ట్రెయినింగ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. వెంకటేశ్వర్లు అతిథుల నావ్వానించిరి. పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ యస్. వెంకట్రామారెడ్డి గాంధీజీ ప్రవేశపెట్టిన బేసిక్ విద్యావిధానము నేటి దేశపు సమస్యలన్నింటిని పరిష్కరించగలదని ఉద్ఘాటించిరి. శ్రీ యం ఎ ఫాజిల్ శ్రీ యం- వీరయ్య, ఉపాధ్యాయ విద్యార్థులతరపున బేసిక్ సిద్ధాంతములపై ప్రసంగించిరి. శ్రీ మీర్జా మహమ్మదలీబేగ్, శ్రీతహశీన్, ప్రాతిపదిక విద్యపై ప్రత్యేక గేయములను చదివిరి. ఉపన్యాసకులు శ్రీ ఎ. షేరిసింగ్ వందన సమర్పణముతో మొదటిరోజు కార్యక్రమము ముగిసెను.

21 వ తేదీన బర్మాజిగూడ గ్రామములో సాంఘిక సేవాకార్యక్రమము ట్రెయినింగ్ పాఠశాల లెక్చరర్ శ్రీబాలయ్య అధ్యక్షతను సాంస్కృతిక కార్యక్రమము జరిగెను. ఈరోజు కండ్ల కొయ్య గ్రామములో గ్రామ పారిశుధ్య కార్యక్రమము శ్రీయస్. సుబ్బరాజు అధ్యక్షతను బహిరంగసభ జరిగినవి.

పేకమిటీ సిఫారుసులపట్లు నిరసన

సికింద్రాబాద్, జనవరి 28

కంటోన్మెంట్ ఉపాధ్యాయసంఘాధ్యర్యమున 21 వ తేదీనాడు లోవెన్ పల్లి సీనియర్ బేసిక్ పాఠశాలయందు పేకమిటి సిఫారసులను నిరసిస్తూబహిరంగసభ జరిగింది. జిల్లా ఉపాధ్యాయ సంఘ కార్యదర్శి శ్రీ సి రామయ్య ఫిబ్రవరి 1 న రాష్ట్రమంతటా జరుగబోవు "డిమాండ్ల దినము"ను జయప్రదముచేయుమని కోరిరి అర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీ కె. డి. సంజీవరావు సికింద్రాబాదు కంటోన్మెంట్ ఉపాధ్యాయుల కరువుభత్యము సమస్యపట్ల ప్రభుత్వము తగుఉత్తర్వులు జారీచేయనందుకు అసమ్మతిని ప్రకటించిరి.

సన్మానసభ

జాతీయ అవార్డు పొందిన మడ్ ఫోర్టు ఉపాధ్యాయుడు శ్రీ షేక్ అబ్దుల్లా గౌరవార్థము హైదరాబాదు జిల్లా ఉపాధ్యాయ సంఘము జనవరి 19 న తేనీటి విందును జరిపింది. జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ రామయ్య శ్రీ షేక్ అబ్దుల్లా ఉపాధ్యాయులకు చేసినసేవను ప్రశంసించారు. సికింద్రాబాదు రైల్వేస్టేషనులో ఘనమైన వీడ్కోలు యివ్వబడింది.

నేడే మికొయాన్ మాస్కో ప్రయాణం

జేనిస్ ప్రధాని విదేశాంగ మంత్రితో సమావేశం

లోవెన్ హేగన్, జనవరి 28

సోవియట్ ఉపప్రధాని మికొయాన్ జేనిస్ ప్రధాని హెచ్. సి. హాన్సన్ విదేశాంగ మంత్రిజన్స్ఆటోగ్రాగ్‌లతో కలసి తమ అమెరికా పర్యటన, యు ఎస్- పారిశ్రామిక వేత్తలు ట్రేడ్ యూనియన్ నాయకులతో జరిపిన సంప్రదింపుల గూర్చి చర్చలు జరిపారు.

గంటన్నరసేపు జరిగిన వీరి సంభాషణలందు పాల్గొన్న ఒక ప్రభుత్వ ప్రతినిధి కేవలం ఈసమావేశం ఇష్టాగోష్ఠిగా వడచినదని వ్యాఖ్యానించారు. నిన్న ఇక్కడికి వచ్చిన మికొయాన్ నేడు మాస్కోకు వెళ్ళుచున్నారు.

మికొయాన్ ఇక్కడ డెన్మార్క్ సోవియట్ యూనియన్ సహకార సంఘం పర్వరచిన బహిరంగసభలో ప్రసంగిసూ ప్రపంచ శాంతి పరిపోషణకై ప్రాక్ పశ్చిమ రాజ్యాలు దురాక్రమణ వ్యతిరేక సంధిని చేసుకోవాలనికోరారు.

గడియారాలూ, రిస్టువాచీల పరిశ్రమ అభివృద్ధి

ప్రభుత్వంచే సంఘం నియామకం

న్యూఢిల్లీ, జనవరి 28

భారతదేశంలో గడియారాల, టైము పీస్‌ల, రిస్టు వాచీల ఉత్పత్తిని అభివృద్ధి చేసేందుకు తగు సిఫార్సులు చేయడానికి గాను భారత ప్రభుత్వము ఒక సంఘాన్ని నియమించింది.

దేశపు ప్రస్తుత, భావి అవసరాలను పరిశీలించి ఇప్పుడు దేశంలో వీటిఉత్పత్తికి గల సౌకర్యాలనూ, భవిష్యత్తులో వాటిని అభివృద్ధి చేయడానికి తీసుకోదగు చర్యలనూ యీ సంస్థ సిఫార్సు చేస్తుంది.

జాతీయ పరిశ్రమల సంస్థ లిమిటెడ్ కలకత్తా భారత ప్రభుత్వ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్ డి. జోషీ యీ సంఘానికి అధ్యక్షులు. ఈ సంఘంలో 21 మంది సభ్యులున్నారు.

.....

జాతీయ సైనిక విద్యార్థి దళ ధ్యేయం

సత్పౌరులుగారూపొందించడమేనని వైస్ అడ్మిరల్ కటారీవివరణ

మద్రాస్, జన 28

నౌకాశ్రయ ప్రధాని వైస్ అడ్మిరల్ ఆర్. డి. కటారీ ఇక్కడ లయోలా కళాశాలవద్దసైనిక విద్యార్థి దళం తాలూకు 9 వ మద్రాసునౌకాదళపటాలం జరిపిన కవాతులో ప్రసంగిస్తూ కవాతులో పాల్గొన్న సైనిక విద్యార్థులలో కొందరైనా భారత నౌకాదళంలో ఉద్యోగులుగా ప్రవేశించగలరని ఆశిస్తున్నామన్నారు.

నగరంలో కళాశాలల తాలూకు ఒక సీనియరు డివిజను నగరంలోని పాఠశాలల తాలూకు 7 జూనియరు డివిజన్లు కవాతులో పాల్గొన్నాయి. సైనిక విద్యార్థిదళం ఆఫీసరు సబ్ లెఫ్టినెంట్ రాజగోపాలన్ కవాతుకు నాయకత్వం వహించారు.

సైనిక విద్యార్థి దళం డిప్యూటీ డైరెక్టరు కాప్టెన్ సోఫర్ సైనిక విద్యార్థిదళం రెండవ సర్కిలు కమాండరు లెఫ్టినెంటు కల్నల్ ఏ. ఎస్. ఫణిక్కర్ వైస్. అడ్మిరల్‌కు స్వాగతమిచ్చారు. స్టేషను కమాండరు గ్రూప్ కాప్టెన్ కె. సి. సర్దార్, లెఫ్టినెంటు కల్నల్ గురుబక్ష్‌సింగ్, లెఫ్టినెంటు కల్నల్ వి. కె. మీనన్, కమాండరు కె. ఎన్. రామదాస్ ప్రభృతులు ఉత్సవానికి హాజరైనారు.

వైస్ అడ్మిరల్ కవాతును తనిఖీ చేస్తూ, సైనికవిద్యార్థులను విడివిడిగా మాట్లాడించి, వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు- అనంతరం సైనిక విద్యార్థుల అభినందనాన్ని వైస్ అడ్మిరలు స్వీకరించారు.

సైనిక విద్యార్థులు ప్రదర్శించిన విన్యాస పాటవానికి వారిని అభినందిస్తూ, వారిని సత్పౌరులుగా రూపొందించడమే జాతీయసైనికవిద్యార్థిదళం లక్ష్యమనీ సైనిక విద్యార్థులలో అనేకమంది వైద్యంఇంజినీరింగువంటి వృత్తులలో ప్రవేశించినా, వారిలో కొంతమంది అయినా రక్షణ దళాలలో ముఖ్యంగా భారతీయ నౌకాదళంలో ప్రవేశించగలరనిఆశిస్తున్నాననీ. వైస్ అడ్మిరల్ కటారీ అన్నారు. నౌకాదళంలో ఉద్యోగం యితర ఉద్యోగాలంత లాభసాటి కాకపోయినా, యీ ఉద్యోగంలో ప్రవేశించినవారికితృప్తీ, జీవితంలో నిండుతనం కల్గుతాయనీ, అంతేగాక ప్రపంచ యాత్రలు చేసి దృక్పథాన్ని విస్తృత పరచుకోడానికి కూడా అవకాశం ఏర్పడుతుందనీ అన్నారు- జాతీయ రక్షణ పరిషత్తులో సైనిక విద్యార్థి దళానికి నూటికి 16 వంతుల సీట్లు కేటాయించినా, నిరుడు సైనిక విద్యార్థిదళంనుండి పరిషత్తులో చేరిన వారు ముగ్గురేననీ, ముందు ముందు యింకా ఎక్కువ మంది చేరి పరిషత్తులో వారికి కోటాను పెంచవలసిన అవశ్యకత ఏర్పడగలదని ఆశిస్తున్నామనీ చెప్పారు.

నిరుడు వార్షిక విన్యాసాలకు బయలుదేరిన భారతీయ నౌకాదళం తాలూకు నౌకలలో వెళ్ళడానికి కొందరు సైనికవిద్యార్థులకు అవకాశము కల్పించబడినదనీ, యీ ఏడు గూడా సైనిక విద్యార్థులు యీ సౌకర్యాన్ని వినియోగించుకోగలరని ఆశిస్తున్నామనీ, వైస్ అడ్మిరల్ తెలియజేశారు

.....

బొంబాయికి ఆర్డర్ ఎస్- లాల్ రాక

బొంబాయి, జన 28

సంయుక్త రాజ్యసమితిలో ఇటీవలి వరకు భారతదేశ స్థిర ప్రతినిధిగాఉన్న ఆర్డర్ ఎస్ లాల్ ఢిల్లికి వెళ్ళుతూ ఇక్కడికి వచ్చారు. వీరు విదేశాంగ వ్యవహారాల మంత్రాంగంలో కొత్త ఉద్యోగాన్ని స్వీకరించనున్నారు. గత ఎనమిది సంవత్సరాలుగా వీరు న్యూయార్క్‌లో సమితిలో భారత స్థిర ప్రతినిధిగా పనిచేశారు. ఇప్పుడు వీరి స్థానే భారతదేశంలో ఇండియారాయబారిగా పనిచేసిన సి-ఎస్- ఝా నియమింపబడినారు.

రాష్ట్రంలో అగ్నినిర్వాపక స్టేషన్‌ల ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 28

మూడు సంవత్సరాలలోగా ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలందు అగ్నినిర్వాపక స్టేషన్‌లు ఏర్పరచబడగలవు. ఈ రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతంలో 27 అగ్నినిర్వాపక స్టేషన్‌లు కలవు. తెలంగాణాలోనూ ఆరు ఫైర్ స్టేషన్‌లే ఉన్నాయి. ఒకటి వరంగల్ లోను మిగతా అయిదు హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలోను ఉన్నాయి.

పోలీసు డిపార్టుమెంటల్ ఇన్‌స్పెక్టరు జనరల్ శివకుమార్ లాల్ ఈ ప్రాంతపు ప్రతిజిల్లాలోనూ ఫైర్ స్టేషన్‌ల ఏర్పాటుకు ఒక స్కీమును ప్రభుత్వానికి అందించారు.ఆంధ్రప్రాంతంలోనే ఈవరకే చాలినన్ని ఫైర్ స్టేషన్‌లు ఉన్నాయి. శ్రీ లాల్ ఫైర్ సర్వీసెస్ డైరెక్టరుగూడాను ఈ సంవత్సరం నిజామాబాద్‌లోను తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలోను ఫైర్ స్టేషన్‌ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వబడినది. వచ్చేసంవత్సరం కొత్తగూడెం సూర్యాపేట గూడూరు అనకాపల్లిలో ఫైర్ స్టేషన్‌లు ఏర్పరచబడుతవి. వర్తమాన సంవత్సరం నిజామాబాద్, అమలాపురములందు ఏర్పరచబడే ఫైర్ స్టేషనులకై రు. 252 వేల ఖర్చుకాగలదు.

జ్యోత్స్నాసమితి వార్షికోత్సవాలు

గుంటూరు, జనవరి 28

ఈనెల 13 14తేదీలలో జ్యోత్స్నా సమితి వార్షికోత్సవాలు దిగ్విజయంగా జరిగాయి.

రవిట్యుటోరియల్ కాలేజీహాలులో ప్రత్యేకంగా అలంకరించబడిన వేదికపైకి సమితి సభాపతులు శ్రీ పిల్లలమర్రి వారినీ సభాధ్యక్షులు శ్రీవల్లభజోస్యులవారినీ, సభాప్రారంభకులు శ్రీ దామరాజు వారినీ సభాస్థానంగా తీసుకొని వెళ్ళి సభ్యుల హార్దధ్వానాల మధ్య ఆహ్వానాలను అలంకరింప జేశారు.

శ్రీ చిలకల సీతారామశర్మ ప్రార్థన చేశారు. జ్యోత్స్నాసమితి సభాపతులు శ్రీ పిల్లలమర్రి వేంకటహనుమంతరావుగారు స్వాగత వచనాలు పలుకగా గుంటూరు పట్టణము ఆంధ్రదేశంలోతిక్కన నాటినుండి సాహిత్య ప్రసారానికి కేంద్రమనీ యీనాటికీ సాహిత్య రంగంలో కృషి చేస్తున్న లబ్ధ ప్రతిష్ఠులైన కవి పండితులుండడం గమనార్హమనీ తెలిపారు సాహితీసమితి, నవ్యసాహిత్య పరిషత్తులు గుంటూరులో పూర్వం చేసిన సాహిత్య సేవను పండ్రెండేళ్ల పూర్వం 1948లో తాము తదితర కవులు కలసి శ్రీ మల్లంపల్లి వారి అధ్యర్యమున ఈ జ్యోత్స్నాసమితిని కవిపండిత మండలిగా ఎలా స్థాపించినదీ వివరించారు. సాహిత్య సంస్థలు అవకాశవాదుల చేతులలోగాక కవిపండితుల చేతులలోనే ఉండవలెనని హెచ్చరించారు మాతన ప్రశాంతితో జ్యోత్స్నాసమితి త్రయోదశ వార్షికోత్సవాలు సంప్రశాంతి పర్వదినాలలో జరుపుతుండడం మూలాన సాహిత్యానికేగాక సమితీయులకున్నూ ప్రజాదరంతో బాటు ప్రభుత్వ మన్ననలు లభించవలెనని ఆశించారు. యికముందు ఆంధ్రదేశంలో వివిధ కేంద్రాలలో బహుశాఖలుగా కృషి చేస్తున్న సాహిత్య సంస్థలను తద్వ్యవస్థాపకులను గుర్తించి ఆదరించి ప్రభుత్వమువారు పోషించాల్సిన అవసరాన్నీ కర్తవ్యాన్నీ ఉద్ఘాటించారు.

శ్రీవల్లభ జోస్యులవారు సభాధ్యక్ష పీఠంనుంచి యిలా ప్రసంగించారు. జ్యోత్స్న అనే పేరు చాల ఆహ్లాదకరమైంది. కవుల పరిషత్తుకు అర్థమైన ఈనామాన్ని పెట్టినవారిని అభినందిస్తున్నాను.నిత్యజీవితంలో సూర్యుని ఎండ వేడికి పొందే బాధనుండి దూరంచేసి కవితా జ్యోత్స్నను ప్రసాదించడం మీ వంతు. మీరుకవిచంద్రులు- చంద్రుడు అమృతాన్ని కురిపించి దేవతల ఆకలిని తీరుస్తాడు కవిగూడ కవితామృతం చిలికిస్తాడు. మాబోటి సహృదయులను తనియింప చేస్తాడు. చంద్రుడునిశాచరుడు;కవులూ అంతే. కవితావ్యాసంగంలో ఆలా రాత్రిళ్ళు గడిపేస్తారు. చంద్రుడు ఉపధీశ్వరుడు; కవిగూడా మానవగర్వమనే రోగాన్ని కుదురుస్తాడు ఈనాడు చాలమంది కవులు కృష్ణపక్షంలోనే ఉన్నవాళ్ళవుతున్నారు- కొద్దిమందే శుక్లపక్షంలో ఉన్నవారు- వారందరూ శుక్లపక్ష చంద్రులవలె ఎండడానికి భగవానుడు తోడ్పడుగాక ! సంప్రశాంతి పండుగ బొమ్మల పండుగ యీదినము మీరు తప్పక జరుపడం సమంజసంగా ఉంది- కవులకు నిరంతరము బొమ్మల పండగే ! బొమ్మలను సృజించి వానికి జీవంపోసి నాట్యం చేయిస్తారు. కవులు చంద్రుడికి బుడుడు పుత్రుడు అంతేగాని వాడు పండితపుత్రుడుగాడు- కవిచంద్రులారా ! మీరు న్నూ అలాగే జ్ఞానపుత్రులను, బుధులనుగా మానవుల్ని తయారుచేసే కావ్యాలను కని లోకానికి శ్రేయస్సును ఒనగూర్చు

(4 వ పేజి చూడుడు)

లేఖావళి

మధ్యతరగతి ప్రజలు

ఆర్యా!

ఇరువదిశతాబ్దారంభముసుండి విద్యావ్యాప్తితెంది హిందూ సంఘమున ప్రబలిన నివహతలు జన్మతః యేర్పడినవి గాక విజ్ఞానము ధనము మీద ఆధారపడినవియై ప్రబలుచున్నవి. మధ్యతర గతులను క్రొత్త రీతిక అవిర్భవించినది. ఇయ్యది దేశ పరిపాలనకేయు మధ్య తరగతి విద్యావంతులును, వ్యాపారస్తులును గలిగియున్నది వీరే దేశ స్వాతంత్ర్యమును బడయుటకు దేశభక్త యోధులనదగు కీ॥ శే॥ శ్రీ లాలా లజపతిరాయ్, కీ॥ శే॥ శ్రీ బిపిన్ చంద్రపాల్, కీ॥ శే॥ దాదాభాయినౌరోజీ, కీ॥ శే॥ శ్రీ గాంధిజీ, కీ॥ శే॥ శ్రీ వల్లభభాయిపటేల్ యింకను మన మంత్రివర్యులగు శ్రీ జవహర్ లాల్ నెహ్రూ దేశవిముక్తికై జేసినశంఖారావమును ఆమోదించి తోడ్పడి కృత కృత్యులయిరి. వీరే దేశ రాజ్యాంగమును ప్రపంచ ప్రజాస్వామిక రాజ్యాంగములలోనుత్తమమగు వాటిని ననుసరించి వాటిని మన దేశ పరిస్థితుల కనువర్తింపజేసి పాశ్చాత్య రాజ్యాంగ పండితుల అపోహలను జయప్రదముగ నెదుర్కొనగలిగి ధన్యులయిరి.

ఇట్లు నిర్మింపబడిన రాజ్యాంగము ప్రజాస్వామికముగనుండి ప్రతివ్యక్తికిని తనఅభిప్రాయముల మన దేశ శాసనసభలద్వారా వెల్లడించుట కవకాశమిచ్చుచున్నది. వీరి కృషి ఫలితముగ మొదటి పంచవర్ష ప్రణాళిక అమలుజరుపబడినది- రెండవపంచవర్ష ప్రణాళిక అంతముగావచ్చుచున్నది. ప్రఖ్యాత విదేశీయులు మన దేశమును సందర్శించి, దేశపురోగమనమును గమనించి వారి యమూల్యాభిప్రాయముల ధారాళముగ వెల్లడి జేయుచున్నారు. అట్లయ్యను, దేశమునకు వెన్నెముకయనదగు మధ్యతరగతుల సంతుష్టికి లోనై వారికుటుంబ సంరక్షణకై ఆతురతబడయుచున్నారు ప్రభుత్వమువారు పరిస్థితుల గమనించి వారి జీతముల సాలియానామదింపు లెఖ్ఖల ననుసరించి హెచ్చించిరనుట వాస్తవమే. అయినను వారిలో అంసతృప్తి యింకను ప్రబలుచున్నది. దీని నంతరింపజేయుటకై జీవన పదపాయముల నందుబాటులో నుండువటుల జేయుట కర్తవ్యమై యున్నది. ఇందుకుగాను ప్రతి వ్యవహారమందును మధ్యవర్తి జోక్యము నంతమొందించుట యావశ్యకము- ఇయ్యది రాజ్యాంగమునందును వర్తక వ్యాపారములయందును అవసరము. ప్రజా విస్తరణయు, ప్రజాపెచ్చు జీవన సౌకర్యములు నిందుకు తోడ్పడినవి. ఈ సమస్య నెదుర్కొన దేశమును పరిశ్రమవంతముగజేసి దేశములో నుపేక్షగ నిలవయున్న సామ్రగిని నవసరమగు దేశములకెగుమతి జేయుటకవకాశమివ్వవలసి యున్నది. ఇందుకుగాను అరికేరిన అర్థశాస్త్రవేత్తల జోక్యమవసరము. ఈ సమస్యను పరిష్కరించక యుపేక్షించిన యెడల రాబోవు తరముల వారికి విపత్తు గలిగించును- ధనాఢ్యులు వారి సంక్షిప్త ధనమును యిందుకు ఉపయోగపరచుటావశ్యకము- ప్రజా శ్రేయమునకును దేశసౌభాగ్యమునకును వీరు తోడ్పడి దేశమును పురోభివృద్ధి గాంచునటుల జేసెదరుగాక.

ఇట్లు
ఎస్. శ్యామరావు
సికింద్రాబాద్ 22-1-1959

—...

చలానా ఫారాలు

ఆర్యా!

మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ విధానా

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఆదివారం, జనవరి 25

ఉ॥ 6-30సుప్రభాత్ [రి], 6-35 కార్యక్రమవివరణ,6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 మందాకిని సంస్కృత కార్యక్రమము 7-30 అంబాదాస్ అప్టే 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 అంబాదాస్ అప్టే 8-45 పిల్లలకు కొత్త ఉర్దూపాటలు 9-00 పిల్లల కార్యక్రమం (ఉర్దూ) 9-30 ప్రసారసమాప్తి.

ప్రసారం 11 మ॥ 10-25 క్రికెటుకామెంటరీ 12-30 చిత్రజగత్ [రి],1-00 వాద్యగోష్ఠి (మద్రాస్‌నుండిరిలే)1-30 ప్రాదేశిక్ సుగమ్‌సంగీత్ (ఎ.రి), 1-50 తె-వా, 2-00 శాస్త్రీయసంగీత్ (రి) 2-10 ఉ-వా, 2-20 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము(విజయవాడనుండిరిలే) 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రసారము 11 (తరువాయి) 3-30 క్రికెట్ కామెంటరీ 5-05 వాతావరణ సూచన.ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి"7-00తె-వా, 7-15కన్నడ గీతాలు(రి) 7-30"వార్తావాహిని" (విజయవాడనుండి రిలే) 7-40 చిత్రసీమ (రి), 8-00 ఎమ్. బాలమురళీకృష్ణ (రి), 8-30శాస్త్రీపతి రిపబ్లిక్‌దిన సందేశం(ఢిల్లీనుండిరిలే)9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత కవి సమ్మేళనము [ఢిల్లీ నుండి రిలే]. 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

ప్రసారము 1

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

ప్రసారము 1 (తరువాయి) 9.00 జూలూరి అరుంధతి (ఎ.రి), 9-30 ప్రసార సమాప్తి.

80.86మీ (9720 కిలోసై)

మ॥ 10-25 హైదరాబాద్ ఎ వలె 12-30, హైదరాబాద్ ఎ వలె, 2-00 క్రికెట్ కామెంటరీ 2-15వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-30 హైదరాబాద్ ఎ వలె 5-05 ప్రసార సమాప్తి,

60.14 మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30హైదరాబాద్ ఎ వలె 9-15 బర్న్ ఎ కవి కవితామాధురి ప్రసంగము దేవులపల్లి వెంకటకృష్ణశాస్త్రి 9-30 హైదరాబాద్ ఎ వలె 11-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు 6-40 భక్తిరంజని 7-00 తె-వా,7-15 మందాకిని (హైదరాబాద్‌నుండిరిలే) 7-30 బాలమురళీకృష్ణ. మేళరాగ కీర్తనలు 7.45సంగీత శిక్షణ, [హైదరాబాద్ నుండి రిలే] 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి

ప్రత్యేక ప్రసారము 10-25 క్రికెట్ కామెంటరీ 12-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 వాద్యగోష్ఠి (మద్రాస్ నుండిరిలే) 1-30 శాస్త్రీయ సంగీత్ (రి), 1-50 తె-వా, 2-00 క్రికెటు కామెంటరీ 2-20 బొమ్మరిల్లు 3-00 ప్రకటింపబడును 4-00 క్రికెట్ కామెంటరీ 5-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వార్తావాహిని 7-40 లలిత సంగీతము: సంగీతం రాధాబాయ్ 8-00 ఆకాశవాణి రికార్డింగ్ 8-30 ఆంగ్లంలో ప్రసంగం 9-00 ఆం. వా, 9-15బర్న్ ఎ కవి కవితామాధురిప్రసంగం (హైదరాబాద్‌నుండిరిలే) రి 9-30 అఖిలభారత కవి సమ్మేళనము [ఢిల్లీ నుండి రిలే] 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

నాగార్జున సాగర్‌కు కూలీల రవాణా

[స్వ. వి]

దేవరకొండ, జనవరి 22

2-3 సంవత్సరములనుంచి నాగార్జున సాగరునుండి మహబూబునగరం మరియు మహబూబునగరంనుండి నాగార్జునసాగరుకు దేవరకొండ మార్గంగా కూలివాండ్లను లిమిటు లేకుండా ఎక్కువ తక్కువ డబల్ లారీలద్వారారోడ్డుమీద అతివేగంగా తీసుకపోతూ వుంటారు. 2-3 సార్లు టక్కర్లు అయ్యి మనుషులు మరణించినారు. ప్రజల ఎడ్లబండ్లకు చాలా నష్టము అయినది పోలీసువారు కాగ్రవాయ చేసినారు. ప్రజలకు ప్రతిరోజు నష్టము అవుచున్నప్పుడు యీలారీలకు అనుమతి యివ్వకుండా గవర్నమెంటువారు ఆలోచించవలసియున్నది.సర్కారి బస్సులద్వారాగాని యితర ప్రయివేటుబస్సులద్వారాగాని తీసుకపోయే యింతెజాంగవర్నమెంటువారుచేయించగలరని ప్రజలు కోరుచున్నారు-

వాణిజ్యవార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్స్, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదు ఫోన్ 4412.

హైదరాబాదు, జనవరి 23

వడ్డియ్యం	58-0-0	58-4-0
నెంబర్లు కొ॥	58-12-0	54-12-0
నెంబర్లు పా॥	67-0-0	68-0-0
కొత్తసాంబార్లు	57-0-0	59-0-0
కూరలు	42-0-0	85-0-0
వరంగల్ సాం॥ పా॥	71-0-0	72-8-0
కందులుపెద్దవి కొ॥	71-0-0	72-8-0
కందులుచిన్నవి కొ॥	66-0-0	69-0-0
మినుములు	60-0-0	62-2-0
సెనగలు కొ॥	68-0-0	69-8-0
తెల్లం	42-0-0	46-0-0
పెసర్లు కొ॥	60-0-0	68-0-0
తెల్లజొన్నలు	40-0-0	42-0-0
పచ్చజొన్నలు	84-0-0	85-0-0
ఉరవశాయలు	125-0-0	188-0-0
పసుపు	50-0-0	56-0-0
పుల్లగడ్డ కొ॥	18-0-0	22-0-0
చింతపండు కొ॥	70-4-0	80-0-0
నల్ల పులువలు		86-0-0
తెల్లనువ్వులు	80-0-0	108-0-0
పర్దలు	40-0-0	44-0-0
పెద్ద కందిపప్పు	92-0-0	90-0-0
చిన్న కందిపప్పు		90-0-0
సెనగపప్పు		90-0-0
పెసరపప్పు		90-0-0
మినుపపప్పు	80-0-0	78-0-0
లంకపిండి		74-0-0
ఆముదాలు		62.0-0
యెర్రనువ్వులు		90-0-0
యెర్రబొబ్బర్లు		51-0-0
	12 శేర్ల	
అల్లం	4-8-0	5-0-0
యెల్లిగడ్డ		18-0-0
పల్కునూనె		16-10-0
అలుగడ్డలు		3-12-0

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము గిట్టిన సరుకులు పంపవచ్చును. తప్పించుకోవచ్చును

అధికారులు అజాగ్రత్తగా ప్రవర్తించడం కూడదు

వరంగల్ జిల్లా ఆఫీసర్ల సభలో మంత్రి శ్రీ డి. సంజీవయ్య హెచ్చరిక

వరంగల్, జన 23

అధికారులు అజాగ్రత్తగా ప్రవర్తించక స్వార్థపరులుచూపే ఆశలకు లోబడక తమతమ విధ్యుక్త ధర్మాలను సరిగా నెరవేర్చాలని కార్మిక శాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్య జిల్లా ప్రభుత్వోద్యోగుల సమావేశంలో హెచ్చరించారని తెలుస్తున్నది.

జిల్లా మండల కాంగ్రెసు సంఘాల కన్వెన్షన్‌లో పలువురు సభ్యులు చేసిన ఉపన్యాసాల ఆధారాలను గైకొని మంత్రి ఆఫీసర్లను ఈవిధంగా హెచ్చరించారట.

ముఖ్యంగా ప్రభుత్వోద్యోగులు వెనుకటి దర్పాలను, పోజులను మాని ప్రజలలో తాము కూడా ఒకరమేనని భావించి ప్రజాహిత కార్యాలలో శ్రద్ధవహించాలనీ, సాధ్యమైనంతవరకు సమస్యలను వెంటవెంటనే పరిష్కరించాలనీ, పెండింగులోపెట్టటం భావ్యం కాదనీ ప్రజల్లోను, నాయకులలోను ప్రభుత్వోద్యోగులపైగల నిర్లిప్తతను ప్రభుత్వోద్యోగులు దూరం చేసుకోవాలనీ, మండల కాంగ్రెస్ సంఘాల కన్వెన్షన్‌లో తమ కివ్వబడిన మెమొరాండాలను సాధ్యమైనంత త్వరలో జిల్లా అధికారులు పరిష్కరించాలనీ ఆయన కోరారని తెలియవచ్చింది.

(మా. వి.)

రైఫిల్ షూటింగ్ పోటీలు

ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్‌చే

హైదరాబాద్, జనవరి 23

ఫిబ్రవరి 9వ తేదీన ఆంధ్రప్రదేశ్ షికార్ క్లబ్ రైఫిల్ షూటింగ్ పోటీలు జరుపగలదు నిర్ణీతమైనటోర్నమెంట్ ఫీజునుకట్టి ఎవరైనా ఈ పోటీలందు పాల్గొనవచ్చునని బ్రిగేడియర్ అలిఅహ్మద్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

పోటీలలోని అంశములు రెండుగా విభాగింపబడినవి:-

(ఎ) 22 బోర్ మిని యేచర్ రైఫిల్:- 2 రౌండ్లు, 20 గజాల దూరములో దారమును గురిచూచి కాల్చుట విజిటింగ్ కార్డు (యడ్జివైడ్) షూటింగ్, పరుగెత్తే పులిని కాల్చుట, రన్నింగ్ టైట్‌బ్లు షూటింగ్, డ్యాన్సింగ్ బాల్ షూటింగ్.

(బి) బోర్‌గన్:- రెండు రౌండ్లు (నెం 4 షాట్లు)

(1 స్వింగింబర్డు షూటింగ్ (2) క్లేబాల్ షూటింగ్

(సి) ఎయిర్ రైఫిల్ (మహిళలు పిల్లలకు మాత్రమే) 3 రౌండ్లు గ్యాస్ బ్యాలూన్ షూటింగ్.

ఈ పోటీల పర్యవేక్షించి బహుమతుల పంచుటకు పైనిక ప్రధానాధికారి జనరల్ తిమ్మయ్య అంగీకరించారు.

మోటార్ డ్రైవర్లు వర్కర్ల ఊరేగింపు

ఈనెల 28వ తేదీన తీయసంకల్పం

హైదరాబాద్, జనవరి 23

ఆంధ్రప్రదేశ్ మోటార్ డ్రైవర్లు వర్కర్ల యూనియన్ ఈనెల 28వ తేదీన ఒక ఊరేగింపును తీయనున్నది టాక్సీడ్రైవర్ల సమస్యలపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానానికి ఆక్షేపణను తెలుపుటయే ఈఊరేగింపును తీయుట లోగల ఉద్దేశము. ఊరేగింపుమాత్రమే కాక ఎస్- సాంబమూర్తి అలీమ్, కె-ఎల్- మహేంద్ర ముఖ్యమంత్రిని కలసి మోటార్ డ్రైవర్లు మరియు వర్కర్ల ఇబ్బందుల నివేదించగలరు.

కృష్ణాజిల్లా ఆయుర్వేద వైద్య మండలి

విజయవాడ, జనవరి 23

పై మండలి కార్యవర్గ స్థాయీ సమితి సమావేశములు ఈ నెల 29 తేది విజయవాడ గోపాలరెడ్డిరోడ్డులో గల కృష్ణాజిల్లా ఆయుర్వేద వైద్య మండలి కార్యాలయములో జరుగును. అందు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించి ఆరోగ్యకేంద్ర నిర్వహణ, ఆరోగ్యకేంద్ర నిర్వాహకులకు శిక్షణ యిచ్చుట గురించి మొదలైన అతిముఖ్య విషయములను గురించి కార్యాచరణకు తేగల సమావేశము కనుక సభ్యులెల్లరు హాజరుకావలసినదిగా జిల్లా మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ అవనిగడ్డ నాగభూషణం వ్రాయుచున్నారు:

.....

వై. ఎం సి. ఎ. మూడవ వార్షికలోక జ్ఞానపు పోటీ నేడు సాయంత్రం 8 గంటలకు మెథడిస్టు బాయ్స్ హైస్కూలులో జరుగుతుంది

చైనా కళాకారుల ప్రతినిధి వర్గం

ప్రధాన మంత్రితో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 23

వారణాసి నుంచి యిక్కడికి వచ్చిన చైనా కళాకారుల ప్రతినిధి వర్గం భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు.

భారత దేశాన్ని సందర్శించగలిగినందుకు తమకు చాల సంతోషంగా వున్నదనీ, యీ దేశానికి వచ్చి కొన్ని ప్రాచీన కళాఖండాలను చూచే అవకాశం కలిగించినందుకు భారత ప్రభుత్వానికి కృతజ్ఞత తెలియచేస్తున్నాననీ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ లీటున్-చెన్ అన్నారు. భారతదేశం తన కళాఖండాలను సంరక్షిస్తున్నందుకు ఆయన హర్షాన్ని ప్రకటించారు.

చైనా కళాకారుల పర్యటన విజయవంతం కాగలదనీ, భారతీయ కళాకారులతో వారు సన్నిహిత సంబంధాలను నెలకొల్పుకోగలరన్న ఆశాభావాన్ని ప్రధాన మంత్రి వెల్లడించారు.

ఇంతకుముందు ఈ ప్రతినిధివర్గం సభ్యులు భారత ప్రభుత్వ వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొఫెసరు హుమాయూన్ కబీర్‌ను కలుసుకున్నారు.

ప్రొఫెసర్ కబీర్ ప్రతినిధులకు స్వాగతం చెపుతూ, చైనా భారత దేశాల మధ్య ప్రాచీన కాలంనుంచి గల స్నేహ సంబంధాలను పునరుద్ఘాటించి, చైనావారికి ఆధ్యాత్మిక సంప్రదాయాలేగాక కళా సంప్రదాయాలు కూడ హెచ్చుగా గలవన్నారు. భారత దేశంలోనికళలపై చైనా దేశపు కళల ప్రభావం వున్నదనీ, పర్షియాద్వారా మొగలాయి కళల రూపంలో అది సంక్రమించిందనీ శ్రీ కబీర్ పేర్కొన్నారు.

చైనా, భారతదేశాల, తదితర దేశాల మధ్య కళాకారుల వినిమయాన్ని శ్రీ కబీర్ హర్షించారు. చైనాలోని వాస్తు, కళాశాస్త్రాల అభివృద్ధిని గురించి. చైనాలోని వాస్తు కళాశాస్త్రాల అభివృద్ధిని గురించీ, చైనాలోని కళాకారుల పరిస్థితిని గురించీ ప్రొఫెసరు కబీరు ప్రతినిధి వర్గ సభ్యులతో ముచ్చటించారు.

.....

పోస్టుగ్రాడ్యుయేటు వైద్యశిక్షణ

కొలంబో ప్రణాళిక క్రింద

న్యూఢిల్లీ, జన 23

కొలంబో ప్రణాళిక క్రింద ప్రజారోగ్యం, వైద్యశాస్త్రం, దాని అనుబంధ విషయాలలో పోస్టు గ్రాడ్యుయేటు శిక్షణ పొందడానికి భారత ప్రభుత్వం ఆరోగ్యమంత్రిత్వశాఖ దరఖాస్తులను కోరుతున్నది. పై వాటిలో ప్రత్యక్ష శిక్షణకే సౌకర్యాలున్నాయి

అభ్యర్థులు ఆయా ప్రత్యేక విషయాలలో అనుభవంగల పట్టభద్రులై వుండాలి. శిక్షణా విషయంలో అత్యున్నత పోస్టు గ్రాడ్యుయేటు అర్హతలు (భారత దేశంలో వున్న పక్షంలో) పొందినవారికి ప్రాధాన్యం యిస్తారు. అభ్యర్థుల వయస్సు 45 సంవత్సరాలకు లోపు వుండాలి. ప్రత్యేక సందర్భాలలో వయః పరిమితి 48 సంవత్సరాల వరకూ సడలిస్తారు.

దరఖాస్తుదారులు పూర్తికాలపు ఉద్యోగులై వుండి రాష్ట్ర ప్రభుత్వాలు లేక స్థానిక సంస్థలు లేక స్వచ్ఛంద సంస్థలలో తాము చేస్తున్న ఉద్యోగ మేమిటో స్పష్టంగా తెలుపాలి రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తికాలపు రిగ్యులర్ ఉద్యోగం విషయంలో హామీయిచ్చిన గౌరవ కార్యకర్తలే యిందుకు అర్హులు.

దరఖాస్తులు ఆయా రాష్ట్ర ప్రభుత్వాల ద్వారానూ, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు తమతమ మంత్రిత్వశాఖలు లేక ప్రభుత్వ శాఖలద్వారాను పంపాలి. నిర్ణీత దరఖాస్తు ఫారాలు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖనుంచి పొందవచ్చును దరఖాస్తులు రాష్ట్ర ప్రభుత్వాలకు పంపడానికి గడువు తేది 1959 ఫిబ్రవరి 15 కేంద్ర ప్రభుత్వానికి పంపడానికి గడువు తేది 1959 మార్చి 10.

.....

సోషల్ ఎజుకేషన్ వర్కర్ల శిక్షణ కోర్సు

హైదరాబాద్, జనవరి 23

ఈ నెల 28 నుండి 15 రోజులు చిక్కడపల్లిలో సాయంత్రం 6 గంటల నుండి 8-30 వరకు సోషల్ ఎజుకేషన్ వర్కర్లకై విద్యాశాఖ శిక్షణ కోర్సు ను నిర్వహిస్తున్నది. స్థలం చిక్కడపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల.

.....

ప్లానింగ్ అభివృద్ధి శాఖ మంత్రి

శ్రీ వి. బి రాజు 24 వ తేదికి మారుగా 25 వ తేదీన నల్లగొండ వెళ్ళుతున్నారు. తిరిగి ఆదే రాత్రి 11-30 గంటలకు రాజధానికి వస్తారు.

శ్రీ పుల్లిరామస్వామి నిరశన దీక్ష

పలువురి పరామర్శ

హైదరాబాద్, జనవరి 23

గతఆదివారం తనపై, తనకుటుంబ సభ్యులపై జరుపబడినఅత్యాచారాన్ని గూర్చి విచారణను కోరుతూ పుల్లిరామస్వామి ఎం. పి. నిరశనదీక్షబూని నేటికి ఐదవరోజు.

మొన్న వీరిని డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, డాక్టర్ ఎమ్ లక్ష్మీనరసయ్య, ఎన్. రామచంద్రారెడ్డి ఎ. పి. సి. సి ప్రధానకార్యదర్శి అరిగెలరామస్వామి ఎమ్ ఎల్.ఎ చూచి వెళ్ళారు. నిన్న హోంమంత్రి కె. వి. రంగారెడ్డి వీరినికలసిఆరోగ్యాన్ని విచారించారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటి హైదరాబాద్ మాజీ మేయర్ షహాబుద్దీన్ అహ్మద్‌ఖాన్ ఎం.ఎల్.ఎ.ను వీరిపై జరిగిన దాడిని గూర్చి దర్యాప్తు చేసి తెలుపవలసినదిగా ఆదేశించినది. షహాబుద్దీన్ అహ్మద్‌ఖాన్ వీరినికలసి వాస్తవాలాన్ని తీసుకొన్నారు.

.....

ఆంధ్రాభ్యుదయ గ్రంథాలయ చతుర్థ వార్షికోత్సవం

రావెల, జన 23

గుంటూరు తాలూకా రావెల గ్రామంలోని శ్రీ ఆంధ్రాభ్యుదయ గ్రంథాలయ చతుర్థ వార్షికోత్సవము గ్రంథాలయ పితామహ శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య అధ్యక్షతన 15వ తేదీన జరిగినది. గ్రంథాలయాధ్యక్షులు శ్రీ మూలుపూరి రమణయ్య జండా వందనం జరిపారు. శ్రీ పొన్నం సీతారామయ్య గ్రంథాలయ ప్రదర్శనము ప్రారంభించిరి.

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్య అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ మాదల వీరభద్రరావు గ్రామాభ్యుదయానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని, పేర్కొని గ్రామీణులు విజ్ఞానశోభితులై దేశ ప్రగతికి పురోగమించటానికి ముందు నిరక్షరాస్యత నిర్మూలించటానికి దీక్షబూనాలని, వీనికి దోహదంచేసే పాఠశాలను, గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయటానికి పనిచేయాలనీ సలహా యిచ్చారు. సభాధ్యక్షులు గ్రంథాలయాభివృద్ధికి ప్రతివ్యక్తి తనబాధ్యతను గుర్తించి పాటుబడాలని వీనివలన ముందుతరానికి చెందిన పిల్లలకు తరగని ఆస్తిని ఆర్జించి పెట్టినట్లు కాగలదని అన్నారు గ్రంథపఠనకు గ్రామాల్లో అందరు అలవాటు పడటానికి కార్యకర్తలు ఆకర్షణకలిగించే మార్గాలను అనుసరించాలని కోరబడింది.

గ్రంథాలయ కార్యదర్శి శ్రీ చుండూరి అప్పారావు నివేదిక చదివారు. మరునాడు జరిగిన వైజ్ఞానిక సభకు గ్రంథాలయాధ్యక్షులు శ్రీ మూలుపూరి రమణయ్య అధ్యక్షత వహించారు.

ప్రస్తుతం సాగుతున్న శాస్త్ర పరిశోధనలో కనిపెట్టిన అద్భుత విషయాలను, సంఘటనలనుఅమూలాగ్రముగా సింహావలోకనంచేసి, విద్యాశిక్ష పెట్టు స్థానిక ఉన్నత పాఠశాల స్థితిగతులను ముచ్చటించి, లోటుపాట్లు సర్దుచేయటానికి ప్రతియొకరు శ్రద్ధతీసికోవాలని, యీ వ్యవహారాన్ని పరిష్కరించటం యిప్పుడే జరిగిపోవాలని తర్వాత అనుకొన్న లాభంలేదని శ్రీ రావి నూతల లక్ష్మీకాంతారావు ఉపన్యసించిరి. గ్రంథాలయం ఆర్థికముగా స్థిమిత పడటానికి కార్యవర్గం తీసికోదగిన చర్యలను వివరిస్తూ శ్రీ గోపరాజు వెంకటరమణారావు ఉపన్యసించిరి.

స్థానిక శ్రీ సీతారామాంజనేయ నగర సంకీర్తన సంఘము వారిచేతఖన కాలక్షేపము జరుపబడినది తదుపరి వివిధ పరీక్షలలోను, ఆటలలోను గెలుపొందిన బాల బాలికలకు బహుమానములు పంచిపెట్టబడెను. (ఒ-వి)

ఫిన్లాండ్ అధ్యక్షునితో క్రుశ్చేవ్ సమావేశం

హెల్‌సింకి, జనవరి 23

ఫిన్‌లాండ్ అధ్యక్షులు ఉర్హో కెక్కోనెన్ లెనిన్‌గ్రాడ్‌లో సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌తో సమావేశం జరిపారు-

ఫిన్‌లాండ్ అధ్యక్షులు లెనిన్‌గ్రాడ్‌కు సిటీ సోవియట్ చైర్‌మెన్ ఆహ్వానంపై వచ్చిఉండిరి-

ఆ UCI .....

యోగ వ్యాయామ విద్యా ప్రదర్శనములు

హైదరాబాద్, జనవరి 23

నల్లగొండ రామచంద్రరావుగారి 24 ఫిబ్రవరి శనివారం సాయింత్రం పాత మలకపేట సి. బి. క్లాక్సులో మానుమాన్ మల్లేశ్వర దేవాలయంలో 5-30 పి ఎమ్.కున్నూ ఆదివారం ఉదయం 10 గంటలకు యం. యస్. క్వార్టర్సు న్యూబిల్డింగ్స్ మలకపేటలో ఎమ్ ఎస్. నెం. 65 ఎసోసియేషన్ క్లబ్‌లో 84 యోగాసనములు సూర్యనమస్కారములు ప్రాణాయామములు ప్రదర్శింతురు.

మీదృష్టిని కాపాడుకోండి

మా ప్రఖ్యాతి వహించిన

సుర్మా అద్దముల ఉపయోగించండి.

రిజిస్టర్డు ట్రేడ్ మార్కు

లభించుచోటు:-

దాతు మంజి పద్మశ్రీ సుర్మావాల

నూరు సంవత్సరముల క్రితము బుధిమాయచే స్థాపించబడినది)

78, సామ్యుల్ వీధి. డోంగ్రి, పాలగల్లి, బొంబాయి- 9.

మా రిజిష్టర్డు లేబిల్‌పై గల ట్రేడ్‌మార్క్ మరియు పేరును జాగ్రత్తగా పరీక్షించి

పై అడ్రసునందు సోమవారములు మరియు గురువారములు ఉ॥ 10-0 గం॥ నుండి 11-0 గం॥ వరకు అనుభవజ్ఞులైన కంటి నిపుణులచే ఉచితముగా పరీక్షించబడును,

దేశమంతటా అర్డర్లు వి. పి. పి, ద్వారా సప్లయి చేయబడును.

వివిధ రకముల కంటి జబ్బులకు సుర్మాస్ తులము 1 కి రు. 1 -నుండి రు. 100 లోపు కలిగి యున్నాము.

కోరినచో వివరముల జాబితా పంపగలము.

కాలిన పుండ్లకు అయింట్‌మెంట్ పండ్లపొడి, కజల్ కూడా దొరుకును.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము, హైదరాబాద్‌లో గాంధీగేటువద్దగల మా స్టాల్ నెం. 61 కి దయచేయండి.

(Saba)

ఇన్‌ఫెన్‌టోన్ గ్రైప్‌వాటర్ కొని

ఉత్తమ బహుమతులు పొందండి.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనము హైదరాబాద్ 1959 నందు లభించును.

1-1-1959 నుండి 10-2-59 వరకు అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో అజంతా గేటువద్దగల మా స్టాల్ నెంబర్లు. 635, 636. 637 కు దయచేయండి.

దిగువ బహుమతులు గలవు:

(1) 6 వాల్వ్స్ రేడియో. (2) గాడ్‌రెజ్ స్టోర్ వెల్ క్యాబినెట్. (3) ఉషా కుట్టుమిషను. (4 హింద్ సైకిల్. (5) ఉషా ఫ్యాన్ మరియు ఇతరములైన 10 కన్‌సోలేషన్ బహుమతులు.

పూర్తి వివరములు మా స్టాల్స్ వద్ద మరియు పంచిపెట్టబడు కరపత్రములద్వారా పొందవచ్చును.

స్టాల్స్ వద్ద ఉచిత చిత్రప్రదర్శనములు చూడవచ్చును.

హైద్రాబాద్ కెమికల్ &ఫార్మస్యూటికల్ వర్క్స్

లిమిటెడ్

హైదరాబాద్ - (ద)

దివాన్ దేవిడివద్ద

గొప్ప వేలం

25-1-1959 ఆదివారము ఉ॥ 10-0 గం॥

పెద్దమొత్తములోగల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాట్టర్లు, తలుపులు, కిటికీలు, గర్డర్లు, ఇనుపదూలములు, జింక్ షీట్లు, మంగుళూరు కవేలీలు, పాకాడ్ రాళ్ళు, ఖాళీ నూనెపీపాలు మరియు నిర్మాణమునకు పనికివచ్చుసామగ్రి, ఫర్నిచర్, క్రాకరి, గ్లాస్‌వేర్, డ్యూరీలు, సైకిళ్లు, మోటారుపైర్లు, పెద్దమొత్తంలో ఉపయోగించబడిన మిలిటరీ ఫర్నిచర్ మరియు అవసరమైన ఇతర వస్తువులు వేలంనకు సిద్ధముగా నున్నవి.

జనవరి 24 వ తేదీన తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా అండ్ సన్స్,

ఆక్షనీర్స్, ఫోన్. నెం. 5111.

నవీనరకముల దుస్తులు

ఉలెన్, నిట్కు, రయన్ స్యూటింగులు మరియు స్పెషల్ గ్వాలియర్ స్యూటింగ్సు

ఉలెన్, నిట్కు మరియు నూలు, కోటు, ప్యాంట్ మరియు బుష్‌షర్టులకు చౌకధరలో నాణ్యమైన కటింగ్ పీసులు

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనములోని మా స్టాలుకు దయచేయండి.

ఆర్. పెంటోజి ఆర్. పి. వర్మ

పాపులు పత్తర్ గట్టియందు గలవు.

(A.A)

పసందైన 12 వ సంయుక్త వారము

వినోదముగా కాలక్షేపము చేయుటకు సాటిలేనిమేటి చిత్రము.

జయంతీవారి

పెళ్లినాటి ప్రమాణాలు

[తెలుగు]

తా:- నాగేశ్వరరావు, జమున, రాజసులోచన, రమణారెడ్డి యస్. వి. రంగారావు,

నిర్మాత దర్శకుడు: కె. సి. రెడ్డి బి. ఎస్. సి (ఆనర్స్).

దీపక్‌మహల్ & రాజరాజేశ్వరి

హైదరాబాద్. వరంగల్.

అశోక్ - నిజామాబాద్.

నేడు 3 ఆటలు: 2-15, 6-0 & 9-15 గం॥

నవయుగ రిలీజ్.

(Cima)

అద్భుతమైన 4 వ సంయుక్త వారము

ఉత్తమ వినోదరసచిత్రము.

కె. ఎస్. ఫిలిమ్స్

చల్‌తీ కానామ్ గాడి

తా॥ అశోక్‌కుమార్, మధుబాల, కిషోర్‌కుమార్, వీణా, అనూప్‌కుమార్, కె. ఎన్. సింగ్, సజ్జన్, ఎస్. ఎన్. బెనర్జి, హెలెన్, కక్కూ.

అశోక్ & మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 3-15, 6-15 మరియు 9-30 గం॥

(Trupix) విజయవిడుదల.

అద్భుతమైన 6 వ వారము

Cecil B DeMille's

THE TEN COMMANDMENTS

ది టెన్ కమాండ్‌మెంట్స్

(పంచరంగుల చిత్రము)

PLAZA - ప్లాజా

Secunderabad, సికింద్రాబాద్.

ఫోన్: 6555.

నేడు 2 ఆటలు: సా॥ 5-0, 9-15 గం॥

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రజలు మరియు పత్రికలచే ఏకగ్రీవముగా పొగడబడినది

అద్భుతఘట్టములు, హాస్యముతోనిండిన ఉత్తమ సాంఘిక చిత్రము

ఎల్. బి. ఫిలిమ్స్

అన్నాడి

తా॥ రాజ్‌కపూర్, నూతన్, మోతీలాల్, సుఖాలోటి, లలితాపావర్ హెలెన్ మరియు ముక్రి.

ఒకే పర్యాయం:

దిల్‌షాద్ & లిబర్టి

హైదరాబాద్. హైదరాబాద్.

(ఉదయం 11-0 గం॥ నుం:, 1-0 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్)

మినర్వా - సికింద్రాబాద్.

(ఆటల సమయములో అడ్వాన్సు బుకింగ్)

మినర్వా టాకీసులో మొదటి 4 రోజుల వరకు స్త్రీలకు ప్రత్యేక ఏర్పాట్లులేవు.

దిల్‌షాద్ ప్రయివేట్ లిమిటెడ్ విడుదల.

సిగరెట్ల వ్యాపారంలో బ్లాక్ మార్కెట్

వరంగల్, జనవరి 23

వరంగల్ లో చుట్ట బీడి, సిగరెట్లలో చార్ మినార్ సిగరెట్లు అధికంగా విక్రయించబడుతున్నవి- అట్టి సిగరెట్లను వాటి హోల్ సేల్ డీలర్లు గతమాసం రోజులనుండి బ్లాక్ లో విక్రయిస్తున్నారు- దీనిపై ప్రజల సౌకర్యము కొరకు స్థానిక వాన్ మర్చంట్ ఎసోసియేషన్ వారు ఈమధ్య ఒక ఉద్యమం లేవదీసి, కంసినీధరలకు చార్ మినార్ సిగరెట్లు లభించుటకు ప్రయత్నించేసి వారు-ఈసందర్భంలో ఇన్ స్పెక్టరుగారు కూపనుల రూపకముగా పాన్ పాపుల వారికే చార్ మినార్ సిగరెట్లులభించు నదుపాయము కలిగించినారు- కాని ఈవిధముగా ఆయా పాపులకు కావలసిన నరుకు లభించని కారణంగా తిరిగి బ్లాకులో కొనటం తప్పకుండావున్నది-

ఇదేగాకుండా చుట్టుప్రక్కగ్రామాల వారు ఒకేతడవ కొంతపెద్దమొత్తము వెచ్చించి ఖరీదుచేయుట జరుగుచున్నది- ఇది పహాంకూడా- వీరికి కంపెనీ ధరలకు లభించటంలేదు- ఈవిధంగా ఒకే డీలరువద్ద రెండు విధాలుగా అమ్మకంజరగటం వాంఛనీయం కాదు- ఈవాడు సిగరెట్లు ప్రాగే వారిలో చాదాపు 80% ప్రజలు చార్ మినార్ సిగరెట్లనే వాడటం ఎవరూ కాదనలేరు-ఈపరిస్థితిలో బ్లాకు జరిగినచో చిన్నపాపులవారికి, ప్రజలకూ చాలా అన్యాయము జరుగుతుంది- కావున పాన్ మర్చంట్స్ అసోసియేషన్ వారూ, వతీరుసుల్తాన్ టొబాకో కంపెనివారు తగు శ్రద్ధ వహించి కంపెనీరేట్లకు కావలసిన నరుకు లభించునట్లుగా ఏర్పాట్లుచేయాలని కోరుతు టోకు వ్యాపారస్తులు అక్రమ వ్యాపారాలు చేయకుండా కంపెనీ ధరలకు ఎప్పటిమాదిరి నిష్పయి చేయగలరని వరంగల్ పట్టణపౌరుడు కొమరయ్య కోరుచున్నారు-

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం

సిగ్నేచర్ జ్యూలర్, ఫోన్ నెం-4890

హైదరాబాదు, జనవరి 23

బంగారం	117-8-0
ఆర్నోర్ చీరలు	117-12-0
వరహము	78-8-0
వెండి 100 తు.	194-0-0
చిల్లర తు 1 కి	1-15-6

కొత్తపాలాకులు 54-0-0 55-0-0
" పాంబర్లువరంగల్ 58-0-0 60-0-0
ఇలాతిశాయ చి:

కాంగ్రెసు సంస్థను స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించరాదు

రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ డి. సంజీవయ్య ప్రసంగం

(మా— వి—)

వరంగల్, జనవరి 23

కాంగ్రెస్ సంస్థలో వుండి పని చేయాలనే సంకల్పం వున్నప్పుడు, దానిలో వుంటూ స్వార్థ ప్రయోజనాలకుగాను వ్యతిరేకంగా ప్రవర్తించటం మంచిది కాదు- అని రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఐ- ఎన్- టి- యు- సి- కార్యకర్త సమావేశంలో హితవుచెప్పారు-

ఖమ్మం నుండి ఇచటికి 17వ తేదిన వచ్చిన రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ యన్- నరోత్తమరెడ్డి ఎం- పి- గార్ల గౌరవార్థం 18వ తేది మధ్యాహ్నం విశ్వేశ్వరాలయములో స్థానిక ఐ- ఎన్- టి- యు- సి- శాఖ వారు కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేశారు-

ఈ సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ యన్- యతిరాజరావు అధ్యక్షత వహించారు-

శ్రీ వి- గోవిందరావు కార్మికుల పక్షాన వారి కష్టనిష్టురాలను తెల్పుతూ మంత్రిగారికి మెమొరాండాన్ని సమర్పించారు-

అధ్యక్షులు శ్రీ యతిరాజరావు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

కార్మికులంతా మార్చి నెలలో జరుగనున్న ఆజంజాహి మిల్లువర్కర్స్ యూనియన్ ఎన్నికలకు ఇప్పటినుండే ఆయత్త పడాలని కోరారు-

శ్రీ యన్- నరోత్తమరెడ్డి ఎం- పి- ప్రసంగిస్తూ ఏఎన్నికల్లోనైనాసరే కుతిమసంబంధాల్ని కుదుర్చుకోవటం అనేది అంతమంచి పనికాదు- పరైనా ఒకేఒక సిద్ధాంతంపై, ఒకే ఆచరణపై జర్గాలి. కాని స్వార్థాలకొరకు సంస్థలను ఉపయోగించుకోవటం మంచిది కాదు- ఈ జిల్లా కాంగ్రెసు వ్యవహారాలు మొదటినుండి స్వార్థాల కొరకే ఉపయోగించబడుతున్నవనిముఖ్యంగా సంస్థపైన వ్యక్తులప్రాబల్యం అధికంగా ఉందిఅవ్యక్తులువుంటేనే సంస్థసజీవంగా వుంటుందనే దురభిప్రాయాన్ని ప్రజలలో కల్గించారు- ఇలా భావించటం తప్పు- వ్యక్తులకు దాసోహమనే కాలం గతించిపోయింది-

ఐ- యన్- టి- యు-సి- బలపడుతేనే కాంగ్రెసు మూల సిద్ధాంతాలు ఆచరణలోకి వస్తవి కార్మికులంతా ఏకోన్ముఖంగా దీని అభివృద్ధికి కృషి చేయాలి- మీ రానున్న ఎన్నికల్లో ఐ-యన్-టి-యు-సి- అభ్యర్థిని గెలుపించండి- ఈఅభ్యర్థికి కాంగ్రెసువజాన పోటీ అభ్యర్థి వుండడు- (బహుశా మీ కందరికి తెల్సు 1955 సం॥ ఆగస్టు 5వ తేదిన జరిగిన ఎ-జె- మిల్లు కార్మిక సంస్థ ఎన్నికల్లో ఐ-యన్-టి-యు-సి- అభ్యర్థికి పోటీగా నిలచిన భండారు చంద్రమౌళీశ్వరరావును కాంగ్రెసు పెద్దలు సంస్థనుండి సస్పెండ్ చేశారు) బహుశా అలాంటిదేదైనా జరిగితే అవ్యక్తిని కాంగ్రెసునుండి తొలగించటం జరుగుతుంది- కుట్రలు, మోసాలకు కార్మికులు లోనుకాకూడదు- కాంగ్రెసును పటిష్టవంతంగా రూపొందించాలని ఆయన కోరారు-

శ్రీ డి- సంజీవయ్య కార్మిక మంత్రి ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు-

ఎన్నికల సందర్భంగా అధికారులచే నిలబెట్టబడిన వ్యక్తి ఆ సంస్థలోని మిగతా సభ్యులకు నచ్చనప్పుడు వారు ఆ సంస్థనుండి తొలగిపోయి వేరే రాజకీయపక్షాల్లో చేరవచ్చుకదా! ఇలా అనుసరించక కాంగ్రెసులోనే వుంటూ కాంగ్రెస్ ఆశయాలను లోలోన వ్యతిరేకిస్తూన్న ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టలేడు అన్న సామెత వీరిపట్లయథార్థమౌతున్నది- ఇదిఒక్క ట్రేడ్ యూనియన్ ఎన్నికల సందర్భములోనేకాదు ప్రతి ఎన్నికల్లోను జరుగుతున్న విషయమే-మనలోమనకు కలఅంతఃకలహాల వల్లనే ఇంటివారే అంటే సంస్థలోనివారే వ్యతిరేకప్రచారాలకు పూనుకుంటున్నారు- ఏ విషయాన్నైనా మనంమనం పరిష్కరించుకోవాలి కాని ఒక గుడిసెలోకి నాల్గు ఎలుకలుదూరి సామానులనన్నింటిని పాడుచేసినవి- అని పట్టుకుందామంటె దొరకవు అంతమాత్రంచేత గుడిసెను కాల్చివేయాలా? అలా చేయం సాధ్యమైనంతవరకు వాటిని వెళ్ళగొట్టటానికి ప్రయత్నిస్తాము-

భారతీయులమైన మనం గంగా జలాన్ని పవిత్రజలంగా పూజిస్తాము, నెత్తిపై చల్లుకుంటాము. కాని కాశీకి వెళ్ళి గంగాస్రవంతినిచూస్తే ఆప్రవాహంలో శవాలు, చెత్తా చెదారం కొట్టుకొని పోతుంటవి అంతమాత్రం చేత ఆనది అపవిత్రమైనదిగాఎంచాలా? అలాగే అతలాది సభ్యులుగల ఈ సంస్థలో కొంతమంది స్వార్థపరులున్నారని దీన్ని త్రోసి రాజనటంకూడా తగదని పని, గంగా స్రవంతిలాంటిదే కాంగ్రెసు-వ్యక్తిగత ద్వేషాలను సంస్థపై ప్రయోగించరాదని కాంగ్రెసు కార్యకర్తలను కోరుతున్నాను.

ఇంతకుపూర్వం జరిగిన ఆజంజాహీ మిల్లు వర్కర్ల యూనియన్ ఎన్నికలు వేరు ఇప్పుడుజర్గేని వేరు. మీరు దృఢ నిశ్చయులై ఎన్నికల్లో ఐ- యన్- టి- యు- సి- అభ్యర్థిని గెలుపించాలి అట్టి ప్రయత్నాలకు నేడేనాంది.

ఆంధ్రప్రదేశ్ లోని మిల్లు లన్నింటిలోకి మీమిల్లు పెద్దది. ఈలాంటి మిల్లు వర్కర్ల యూనియన్ ఇతరరాజకీయ పార్టీలచేతులలోఉండకూడదని ఆయన అన్నారు.

కార్మిక సమస్యలపై ముచ్చటిస్తూ ఇలా అన్నారాయన.

కార్మికుల సమస్యలను భారతదేశ వ్యాప్తంగా చూడాలి- రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయించిన సూచనలను తప్పకుండా యజమానులు అమలు పర్చాలనీ, అలా అమలుపరచనితీరుకు ప్రభుత్వము న్యాయతఃపిలాంటిచర్యా తీసుకోవటానికి అధికారం లేదన్నారు- అది కోర్టుకే ఉందన్నారు. కార్మికులు అంతా ఐక్యంగాఉంటే వారి సమస్యలను పరిష్కరించటంలో అధికారులు కూడా అప్రమత్తతతో ప్రవర్తిస్తారని ఆయన చెప్పారు.

....—

జిల్లాకలక్టర్‌కు వీడ్కోలు

కొరుకొల్లు, జనవరి 23

13-1-59 వ తేదిన పం. గో. జిల్లా కోరుకొల్లు అన్నపూర్ణాదేవి మహిళా సంఘ భవనములో శ్రీమతి ముత్యాల చుక్కమ్మగారి అధ్యక్షతను జిల్లా కలెక్టరు శ్రీ కె.ఎస్. ప్రకాశరావు ఐ-ఏ-ఎస్- గారికి వీడ్కోలు సభ జరుపబడెను. అనంతరము శ్రీమతి డి. లక్ష్మి బాయమ్మ ఎం-ఎల్-సి- గారి అధ్యక్షతను మహిళలకై ప్రత్యేకసభ జరుపబడి శ్రీమతి కె-ఎస్- ప్రకాశరావు, డి. సత్యవతి మున్నగువారిచే మహిళాభ్యుదయము గురించి ఉపన్యసించబడెను. సంఘాధ్యక్షురాలగు శ్రీమతి మంతెన లీలావతమ్మగారి కృషిని పలువురు ప్రశంసించిరి- రాత్రి గం-8-00 లకు సంఘ బాలికలచే జాతీయ గీతములు పాడబడెను- అరవల్లి బోర్డు బాలికా పాఠశాల బాలికలచే ధన్య జీవి బుర్రకథ, వరప్రకయము నాటకము ప్రదర్శింపబడిన పిమ్మట అధ్యక్షురాలి అభివందనములతో సభ సమాప్తమైనది-

తాండూర్ క్వారీ కార్మికుల సమ్మె

తాండూర్, జనవరి 23

తాండూర్ నావంగి కంకర పని వారలు 5 వేలమంది సమ్మెసాగిస్తూండబట్టి నేటికి ఏడవ రోజు పోలీసు సూపరింటెండెంట్ ఈ ప్రాంతంలో శాంతి భద్రతల పరిపోషణకు తగు బందోబస్తు చేశారు.

.....

అగ్నిప్రమాదంలో లక్షకుపైగా నష్టం

కాలికట్, జన 23

ఈసాయింత్రం ఇక్కడి బీచ్ ప్రాంతంలో జరిగిన అగ్నిప్రమాదంలో చేప నూనె ఇతర పదార్థాలు ఉంచబడిన 25 కుటీరాలు తగులబడిపోయినందున దాదాపు లక్షరూపాయలకు పైగా నష్టం సంభవించింది.

(2 వ పేజి తరువాయి)

జ్యోత్స్నా సమితి వార్షికోత్సవాలు

మని కోరుతున్నాను- "తమసో మా జ్యోతిర్గమయ; అసతోమా సద్గమయ, మృత్యోర్మా అమృతం గమయ."

శ్రీ రామరాజు పుండరీకాక్షుడు గారు ఈ సభను ప్రారంభించారు.

ప్రధాన కార్యదర్శి పిళిపాటిసూర్యనారాయణభాను సమితి నివేదికను యిలా చదివారు-

కుమార విలాసకృతి ఆవిష్కరణ

ఆటుతరువాత అదేవేదికమీద శ్రీ ఉప్పల వేంకటశాస్త్రిగారు (మార్కాపుర వాస్తవ్యులు) రచించిన కుమార విలాస కావ్యమునకు ఆవిష్కరణోత్సవము జరిగింది. ఆ సభకు శ్రీ వావిలాల సోమయాజులుగారు అధ్యక్షత వహించారు, శ్రీ సోమయాజులు గారు ప్రారంభంలో యిలాపలికారు. "కాళిదాస మహాకవి కవిగణనములో కనిష్ఠాధిష్ఠాత. వారి కావ్యం అనువదించిన శ్రీ వెంకటశాస్త్రిగారు చెళ్ళపిళ్ళవారి శిష్యులు, సుప్రసిద్ధులుగాని సమర్థకవులేనాడనేకులున్నారు. ప్రాతకాలంలో ఉండే భావం ఒకప్పుడు నూతనకాలంలో కార్యోన్ముఖులను చేస్తుంది, మనభారత రామాయణాలలోని కథలు గొప్ప ప్రయోజనంగలవి కాళిదాసు ఆ కథలనే తీసుకున్నా ఒకదానిని పోలని రచన ఒకటిగా తన కావ్యాల్లో దిద్దియిచ్చాడు. జత్రిసిద్ధమైన కుమార విలాస కథను ఈఉప్పల కవిగారు సమర్థంగా ప్రకాశారు. వీరు విద్వత్కవులు వీరి కవిత్వం చాలా చక్కగా ఉంది. శబ్దసాధుత్వం మూలములో లేనికల్పన మెచ్చదగినది. నేనున్నూ కామదహనం అనే ఖండకావ్యంవ్రాశాను. శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు వీరికిచ్చిన అభిప్రాయములో వెలిబుచ్చినట్లుగా ఈ కవి సభలలో పత్రికలలో ఎక్కకుండానే మహాకవిఅయినవారు. ఈ రోజుల్లో పత్రికలు తల్చుకొంటే ఒక కవిని పైకెత్తివేయనూగలవు. లేదా తొక్కివేయనూగలవు. అలాంటి పరిస్థితి అక్కరలేని శ్రీ వెంకటశాస్త్రిగారి కావ్యం చిరస్థాయిగా ఉండితీరుతుందని విశ్వసిస్తున్నాను.

తర్వాత శ్రీ చివుకుల సీతారామశర్మ శ్రీ ఉప్పల కవిని పరిచయం చేశారు. వారి కృష్ణగీత - పుళిందసుందరి-విశ్వజ్యోతి మొదలైన కావ్యాలితః పూర్వం. ప్రకటితాలని చెప్పారు. కుమార విలాస కావ్యాన్ని ప్రచురించిన శ్రీ సాలపర్తి సూర్యప్రకాశరావుగారితోనూ శ్రీ కవిగారితోనూ తమకుగల సంబంధాన్ని వివరించారు.

పిమ్మట శారదాపీఠ కులపతులు, శ్రీ పిల్లలమర్రి వేంకట హనుమంతరావుగారు కావ్యావిష్కరణము గావిస్తూ "సంస్కృత కావ్యము ననువదించడంలో ఆంధ్రకవులకు శ్రీనాథ మహాకవి ఆదర్శ మార్గదర్శి అనీ-ఆ శ్రీనాథుని ఎంతగా మెప్పించగలిగితే అంత ఘనముగా ననువదించినట్లనీ అనుకోనగు"నని చెప్పారు. పూర్వం కుమార సంభవాన్ని నన్నెచోడుడు-శ్రీనాథుడు-ఆదిపూడిసోమనాథరావు-జంధ్యాల పాపయ్యశాస్త్రి మున్నగువారనువదించిన విధానికి శ్రీకవిగారు స్వంతంతించిన విధానికిగల భేదాలను వివరించారు.

శ్రీ అక్కిరాజు వేంకటేశ్వరశర్మగారు తమ ప్రసంగంలో కాళిదాసకవి ప్రతిభ నుగ్గడిస్తూ "కుమార సంభవ" కావ్యకథా విశిష్టతను వివరించారు. ధర్మార్థకామములకుగల స్థితులెటువంటివో వివరించిన మహాకావ్యం కుమారసంభవమన్నారు. అర్థకామాలు ధర్మంచేత ఎలా కట్టబడిఉండాలో తెల్పిన దన్నారు. దాంపత్యంలో పర్యవసించే కామం అర్థవంతమైనది అని ప్రబోధిస్తుందని పలికారు అనౌచిత్యాన్ని పరిహరించి ఔచిత్యాన్ని గణించి ఎలా శ్రీనాథుడు కావ్యానువాదం చేశాడో అలాగే శ్రీ ఉప్పల కవి గారున్నూ అనువాదము కొంత, స్వతంత్రంగా కొంత వ్రాసి రసిక జనుల మెప్పును పొందే విధములో తను కావ్యానువాదం చేశారని ప్రశంసించి వారికావ్యమందుగల రమ్యతను చదివి వినిపించారు,

ఆ పిమ్మట శ్రీ ఉప్పల కవి గారు తమ గురువులు వెంకటశాస్త్రి గారా దేశించినట్లు కాళిదాసు పురాణస్థగాథలను అనుసరించి వ్రాశానని తెలిపి ఇచ్చేవారికన్నా మెచ్చేవారుంటే కవికి సంతుష్టనీ అందుకనితమకావ్యాన్నిలా ఆవిష్కరించి మెచ్చిన శ్రీ వావిలాల వారికీ, శ్రీ పిల్లలమర్రి వారికీ, శ్రీ అక్కిరాజువారికీ, జ్యోత్స్నా సమితి సభ్యులకు తన కృతజ్ఞతలను వెల్లడించి కావ్యగానం శ్రావ్యంగా చేశారు.

శ్రీ కాశీకృష్ణాచార్యుల వారాశీః పూర్వకంగా శ్రీకవిగారికివ్రాసిఇచ్చిన పద్యాన్ని శ్రీవావిలాల సోమయాజులు గారు చదివి సభ సమాప్తిగావించేరు.

18వ తేదీ సాయంత్రం 5-30గంటల నుండి రాత్రి 10 గంటలదాకా శ్రీ పిల్లలమర్రి వేంకటహనుమంతరావు గారు సభాపతులుగా శ్రీ స్ఫూర్తి శ్రీగారు ప్రారంభకులుగా సంప్రాంతి కవిసమ్మేళనము జరిగింది.



ఇటీవల తెనాలిలో డా॥ కృష్ణారావుగారిచే రచించబడిన" అనుభవదంత వైద్యసారాంశము" అను గ్రంథమునకు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం. ఎల్. ఏ) చే ఆవిష్కరణోత్సవము చేయబడిన సందర్భములో తీయబడిన ఛాయాచిత్రం.

"కూచిపూడినాట్యం శాస్త్రీయమని నిరూపించేశక్తి ఈనాటికి మావద్ద ఉంది"

--శ్రీచింతాకృష్ణమూర్తి

హైదరాబాద్, జన 23

"కూచిపూడి నాట్యానికి ఒక శాస్త్రం, ఒక శైలి, ఒక సంప్రదాయం ఉన్నాయనీ అది సంపూర్ణంగా సశాస్త్రీయమైనదేనని నిరూపించుకోగల శక్తి, సామర్థ్యం కూచిపూడి గడ్డమీది కళారాధకులకు యీనాటికీ ఉన్నదని ఘంటాపథంగా చెప్పగలను. సంగీత నాటక అకాడమీవారు ఏర్పాటు చేయనున్న కూచిపూడి నాట్యగోష్ఠి సందర్భంగా కూచిపూడినాట్యం సశాస్త్రీయతను ప్రదర్శించడానికే మేము దీక్షతో కృషిచేస్తున్నాం" అని కూచిపూడి నాట్యాచార్య శ్రీ చింతా కృష్ణమూర్తి నేడన్నారు.

శ్రీ చింతా కృష్ణమూర్తి వై. ఎం. సి. ఏ హాలులో యీ సాయింత్రం జరిగిన ఒక గోష్ఠి సమావేశంలో ప్రసంగిస్తూ కూచిపూడి నాట్యానికి సంబంధించిన సమగ్ర పాఠ్య ప్రణాళిక, ప్రత్యేక ఆహార్య విశేషాలూ తమవద్ద ఉన్నాయని తెలిపారు. కూచిపూడి నాట్యాహార్యంలో ఉపయోగించే పలు రకాల ఆభరణాలు కొండపల్లి వద్ద దొరికేదారువుతో కూచిపూడిలోని నివుణులు తయారుచేస్తారు కూచిపూడి నాట్యం పేరుతో కొందరు కూచిపూడి వారే ప్రభృతులున్ని ప్రదర్శిస్తుండడం వల్ల ఆనాట్యం శాస్త్రీయమా కాదా అన్న వివాదం తలెత్తిందనీ అసలు కూచిపూడి నాట్యశాస్త్రం అశాస్త్రీయమని ఎవ్వరూ అనలేదనీ శ్రీ చింతా కృష్ణమూర్తి అన్నారు. ఆయన ఒక దరువు పాడి వినిపించారు.

శ్రీ చింతా కృష్ణమూర్తికి స్వాగతమిస్తూ శ్రీ రామాచారి కూచిపూడి నాట్య వైశిష్ట్యాన్ని ప్రచారానికి తేవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారు- కూచిపూడి నాట్యానికైన ఒక కళాశాల వంటిదిఏర్పాటుచేయాలనీ కూచిపూడిలోని రామలింగేశ్వరాలయంలో దీక్షపూని క్రమశిక్షణతో గురు కుశూర్షద్వారా విద్య నేర్చినవారిని ప్రభుత్వం ప్రజలూ పోషిస్తూ ఆంధ్రుల ప్రత్యేక నాట్యకళను అభివృద్ధికి తేవాలనీ ఆయన అన్నారు. కూచిపూడినాట్యం ఏ ఇతర నాట్యరీతికీ తీసిపోదని ఆయన పేర్కొన్నారు.

కుమారి కాంచనమాల కూచిపూడి నాట్యరీతిని తెలుసుకోదలిచిన జిజ్ఞాసువులకు కూచిపూడివారు ఎట్టిఅనుమానదృష్టి లేకుండా నేర్పి విశాలప్రచారానికి తాము కూడా తోడ్పడాలని ముఖ్యంగా ప్రచారంలేకనే ఆ నాట్యరీతి అభాండాలకు పాలవుతున్నదనీ సూచించారు.

శ్రీమాన్ కిళాంబి కృష్ణమాచారి మాట్లాడుతూ ప్రభుత్వము ధనికులు కూచిపూడి నాట్య బృందాన్ని యితర రాష్ట్రాలకుపంపి ప్రదర్శన లిప్పించి ఆ కళకు ప్రాచుర్యం కల్పించాలని కోరారు. కూచిపూడి కళారాధకులు కూడా హైదరాబాదులో స్థిరపడి ప్రభుత్వము ప్రజల ప్రోత్సాహంతో లభించే అవకాశాల్ని వినియోగించుకొంటూ తమ నాట్యరీతిని తమవద్దనే గుప్తంగా ఉంచుకోకుండా బయల్పరచనికి పూనుకొనవాలని కోరారు

కుమారి రాజకుమారి నృత్య ప్రదర్శనం జరిగింది. (మా. వి)

.....

పోస్టాఫీసులో చెక్కుల పద్ధతి

తెనాలిలో ప్రారంభోత్సవం

[స్వ—వి—]

తెనాలి, జన 23

స్థానిక హెడ్ పోస్టాఫీసులో చెక్కుల పద్ధతి ప్రవేశపెట్టబడినది. డా॥ వెంపటి సూర్యనారాయణ అధ్యక్షతన 20వ తేదిన జరిగిన సభలో శ్రీ సుబ్రహ్మణ్యం (స్పెషల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సేవింగ్సు) ఈపద్ధతివల్ల కేవలము ఉద్యోగము చేయుటయేగాక ప్రజాసేవ చేయుటకు అవకాశము కలుగుననీ ప్రజాభిమానము పొందవచ్చుననీ చెప్పారు. శ్రీ శాతాచార్యులు (ఇన్వెస్టిగేషన్ ఇన్స్పెక్టరు) ఈ పద్ధతి లబ్ధాధికారులకు ఆకర్షణీయంగా వుండకపోవచ్చు. గాని మధ్యతరగతి వారికి ఎక్కువఅనుకూలమైందనీ ఈసేవింగ్సు పద్ధతి ప్రజలకు మేలు కలిగించునని ప్రచారముచేసి ఈ పద్ధతికి ప్రోత్సాహమివ్వాలనీ కోరారు. శ్రీ శ్రీరామచంద్రమూర్తి (పోస్టల్ ఇన్స్పెక్టరు) వి.వి. నారాయణ (పొన్నూరు ఇన్స్పెక్టరు) కూడ మాట్లాడారు. అనంతరము అధ్యక్షులు డా॥ సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ పద్ధతిలో రూ 250లకు తక్కువకాకుండ నిల్వవుండవలయునని నిబంధన ఉన్నందున కొంతకష్టముగాని రూ 100 లకు ఆ సంఖ్య తగ్గించిన మంచి ఫలితములు కలుగునని సూచించారు, శ్రీ పి.వి.జి. మోహనరావు, శ్రీ డి. గురువాధం, శ్రీ కృష్ణమూర్తి ముట్టమొదట ఈ పద్ధతికి చెక్కు పుస్తకములు తీసుకొన్నారు. శ్రీ పి రామకృష్ణశాస్త్రి అభివందనార్పించారు.

జంపని పంచాయతీభవనం

ఇచ్చటికి ఐదుమైళ్ళ దూరమునగల జంపని గ్రామములో నూతనముగా నిర్మించబడిన పంచాయితీ కార్యాలయానికి స్కూలు భవనానికి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య (ఎం-ఏల్-ఏ) సంక్రాంతినాడు ప్రారంభోత్సవము చేశారు. నూతనముగ నిర్మించిన గ్రామ గ్రంథాలయములో శ్రీగవినిశాయన్న చిత్రపటమును శ్రీ గోగినేని రంగనాయకులు ఆవిష్కరించారు శ్రీఆవుల

రాష్ట్ర ఓపెన్ ఏర్ థియేటర్ సొసైటీ

శ్రీ పిడతలరంగారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 23

ఎ. పి- సి. సి- అధ్యక్షుడు శ్రీ పి. రంగారెడ్డిఅధ్యక్షుడుగా శ్రీ ఎస్. ఎం. జీలానీ దర్శకుడుగా ఆంధ్ర ప్రదేశ్ ఓపెన్ ఏర్ థియేటర్ సొసైటీ ఒకటి ఏర్పాటుచేయబడింది. ప్రదర్శనశాలల నిర్మాణం అన్నిచోట్లా సాధ్య పడని వ్యవహారం కాబట్టి తక్కువ ఖర్చులో నిర్మించ వీలయిన ఓపెన్ ఏర్ థియేటర్లను రాష్ట్రమంతటా ఏర్పాటుచేయడానికి యీ సొసైటి ఉద్దేశించబడింది.

ఈ రాష్ట్ర ఓపెన్ ఏర్ థియేటర్ సొసైటికి యీ దిగువవారు కూడా ఎన్నుకోబడ్డారు:

ఉపాధ్యక్షులుగా ఎం-ఆర్ - అప్పారావు, విజయ భాస్కరరెడ్డి, [ఎం. ఎల్. ఏ- లు], ఎన్- నరోత్తమరెడ్డి [ఎం. పి.], గోపాలస్వామి [ఆంధ్ర యూనివర్సిటి రిజిస్ట్రార్]. కార్యదర్శిగా ఎన్. రామచంద్రా రెడ్డి [ఎం ఎల్. ఏ], కోశాధికారిగా పి- వెంకటరావు [ఎం. ఎల్. సి], సభ్యులుగా అహ్మదలీఖాన్, పి. జనార్దన రెడ్డి, పాజహాన్ బేగం [ఎం- ఎల్. ఏ- లు], ఎన్. వెంకటారెడ్డి,

గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ వెంకట్రామయ్యకు పంచాయతీ అధ్యక్షులు శ్రీ రామిశెట్టి పున్నయ్య జంపని గ్రామ సకలార్థ సాధక సంఘం తరపున ప్రెసిడెంటు శ్రీ చల్లాపల్లి వెంకయ్య సన్మాన పత్రాలు సమర్పించారు. శ్రీ శరణు రామస్వామికూడా మాట్లాడారు. శ్రీ వెంకట్రామయ్య గౌరవార్థం విందుకూడా జరిగింది.

స్టాపిల్ షాల్

రు 6 మాత్రమే

మీకు నచ్చినరంగులో 100×50" స్టాపిల్ షాల్ నురు 6/- కుపొందండి; పోస్టేజి, ప్యాకింగ్ రు. 1-50 అదనము. రెండు షాల్స్ కొనేవారికి పోస్టేజి ఉచితం.

SHARMA SHAWL STORE
79, G. B. Road (1) DELHI

గిల్డ్ ఆఫ్ సినీయాస్పిరెంట్స్

సహాయార్థం గొప్ప డ్రామా సినిమా కళాకారుల కాంటినేషన్ తో మూడ్రజైన మూడు ట్రూపులతో ఆంధ్ర ప్రదేశ్ లో ప్రథమ పర్యాయముగా వేయబడుచున్న

"కురుక్షేత్రం"

25-1-59 రాత్రి 10-0 గం॥ గాంధీభవన్ హాలులో ప్రదర్శింపబడును.

నటీనటులు:
1. కృష్ణుడు: శ్రీమతికనకం (సినీతార)
2 వ కృష్ణుడు: శ్రీ ఆబ్బూరి ప్రసాదరావు.
3 వ కృష్ణుడు: శ్రీ వేమూరి రామయ్య మరియు అద్దంకి పులిపాటి, కలవర్తి, కోమలి శాంతాదేవి.

టికెట్లు వాంపల్లి స్టేషను సమీపమున నెల్లూరు రెడ్డి మిలటరీ హోటల్లో అమ్మబడును. మరియు డ్రామారోజు ఉదయం నుండి హాలువద్ద కూడా అమ్మబడును.

రేట్లు: రు. 10/-, 5/-, 3/-, 2/-
K. P.

పి జయవంతమైన 7వ వారము.

ప్రతి ఘట్టములోను కడుపుబ్బ నవ్వుపుట్టించు కమ్మనిచిత్రము. అద్భుత హాస్యమునకు నేడే తప్పక చూడండి.

(PREAL)

మూవీ స్టార్స్

* ఆఖరిదావ్ *

తా॥ నూతన్, శేఖర్, జానీవాకర్.

దర్శకత్వం: మహేష్ కౌల్. సంగీతం: మదన్ మోహన్.

జమ్ ఉద్ & అలంకార్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-15; 6-15; 9-30

6 వ సంయుక్త వారము



"చెప్పినమాట విని పెళ్ళి చేసుకున్నాడా సరి లేదా (ఈ ఆస్తి అంతా వెంకటేశ్వరుడి పేర విల్లురాసేస్తాను. లేదా కొండమీద బ్రహ్మాండమైన సత్రంకట్టిస్తాను. నీరోగం కుదురుస్తాను"

"మా వాన్ని జగమొండి. మా అమ్మ శిఖండి...ఎలాగైనా ఈ పెళ్ళి తప్పించి, ప్రతి నైట్యూనీ పేరు చెప్పి లైటు వేసుకుంటాను"

"ప్రపంచం! పాడు ప్రపంచం! దానికి కావాల్సిందిపెళ్ళేగా! పెళ్ళంటే మూడుముళ్ళేగా! వేసేస్తాను. ఈ తక్షణంలో వేసేస్తాను"

ఇష్టంలేని పెళ్ళిళ్ళు నిర్బంధంగా జరగాలని పట్టుపట్టే తల్లిదండ్రులకు విడ్డలు నేర్పే గుణపాఠాలు.

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం

చూడాలంటే నేటి యువతీ యువకులకు

సవ్య మార్గాన్ని చూపే నిరుపమాన చిత్రం

-: ఒకే పర్యాయము :-

ప్యాలెస్ హైదరాబాద్. | అజంతా సికింద్రాబాద్. | రామా వరంగల్.

నేడు 3 ఆటలు:— 2-30, 6-0 మరియు 9-30 గంటలకు. (నవయుగ రిలీజ్) (Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

నంది పిక్చర్స్

'శ్రీ కృష్ణ గారడి' (తెలుగు)

కమల్ - హైద్రాబాదు.

నేడే చూడండి! నేడే చూడండి!

శ్రావ్యమైన సంగీతము. ఉత్తమవినోదమునకు సాటిలేని చిత్రము.

అవర్ ఇండియా ఫిలిమ్స్

"నాయిల్లు"

(తెలుగు)

నటవర్గము: నాగయ్య, టి. ఆర్. రాజకుమారి, గిరిజ, రామశర్మ, లింగమూర్తి.

రాజేశ్వర్ - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-15 మరియు 9-30 గం॥

(Cima) ఉదయశ్రీ రిలీజ్.

EditedPrintedand Published by N. Narotham Reddy M A. forthe Golkonda Publication Ltd at the Golkonda Press Hyderabad A. P.